




# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 164 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 5 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 164 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 5 FRIDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## మోదీ వద్ద ఆ డిమాండ్లు: చంద్రబాబుతో రేవంత్ భేటీకి ముందు ఢిల్లీలో అనూహ్యం

అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఒకే వేదికపై రాబోతోన్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా ఖరారైంది. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు రేవంత్ రెడ్డి. చర్చలకు రావాలంటూ ఆహ్వానించారు. విభజన సమస్యల పరిష్కారం దిశగా చంద్రబాబు తొలి అడుగు వేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డితో ముఖాముఖి భేటీకి ప్రతిపాదించారు. ఈ మేరకు ఇటీవలే ఆయనకు లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన శనివారం సమావేశమౌదామంటూ సూచించారు. విభజన సమస్యలను పరిష్కరించుకుందామని కోరారు. ఈ లేఖకు రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు చంద్రబాబుకు రిప్లై ఇచ్చారు. కొద్దిసేపటి కిందటే ఈ లేఖను పంపించారు. చర్చలకు రావాలంటూ ఆహ్వానించారు. 6వ తేదీన శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపులే భవన్‌లో సమావేశమౌదామని చెప్పారు. ఈ పరిణామాల మధ్య రేవంత్ రెడ్డి.. దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో



భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆయన ప్రధానిని కలిశారు. సుమారు 40 నిమిషాల పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. కొన్ని కీలక ప్రతిపాదనలు, డిమాండ్లను ప్రధాని ముందు ఉంచినట్లు తెలుస్తోంది. ప్రధానంగా- రాష్ట్ర విభజనకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించే దిశగా తక్షణ చర్యలను తీసుకోవాలంటూ మోదీని రేవంత్ రెడ్డి కోరినట్లు సమాచారం. ఏపీ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారని అంటున్నారు. విభజన చోటు చేసుకున్నప్పటి నుంచీ నలుగుతూ వస్తోన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సహా ఇతర పెండింగ్ ప్రాజెక్టులను మోదీ దృష్టికి తీసుకెళ్లారని చెబుతున్నారు. విభజన హామీల్లో ఇప్పటివరకు కేంద్రం నెరవేర్చింది ఒక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటే. ములుగులో ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. దీనికోసం గతంలో తెలంగాణ ప్రభుత్వం 331 ఎకరాలను కేటాయించింది. ప్రస్తుతం దీని పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. తెలంగాణలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం 450 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సి ఉంటుందంటూ పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చింది కేంద్రం. అది పూర్తిగా అమలు కావట్లేదు. నాలుగు సంవత్సాల పాటు మాత్రమే ఈ నిధులు మంజూరయ్యాయి. ఆ తరువాత వాటి ఊసే లేదు. ఆయా సమస్యలు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క.. ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. దీనిపై మోదీ సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరగా విభజన హామీలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతకుముందు- రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షానూ కలిశారు. గంట పాటు ఈ భేటీ కొనసాగింది. తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆధునికీకరించడానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కోరారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, గంజాయి నియంత్రణ, సైబర్ నేరాలను అరికట్టడానికి ఈ రెండు బ్యూరోలను ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికోసం యాంటీ నార్కొటిక్స్ బ్యూరో- 88, సైబర్ సెక్యూరిటీ బ్యూరో కోసం ఆధునిక సాంకేతిక పరికరాలను కొనుగోలు చేయడానికి 90 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్- రూ.1000 కోట్లు విడుదల..



అమరావతి : ఏపీలో రైతులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను వదిలేసి వెళ్లిపోయింది. వాటిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం తొలి విడతగా రూ.1000 కోట్లు విడుదల చేస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ వెల్లడించారు. ఈ మొత్తంలో జిల్లాల వారీగా వాటాను కూడా ఆయన వివరాలతో సహా ప్రకటించారు. ముందుగా ధాన్యం ఎవరి వద్ద సేకరించారో గుర్తించి ప్రణాళికాబద్ధంగా ఈ బకాయిలు చెల్లిస్తామని మనోహర్ తెలిపారు. ఇందులో పశ్చిమ గోదావరి జిల్లాకు రూ.565.95 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాలో రూ.121.96 కోట్లు, కోనసీమ జిల్లాకు రూ.163.59 కోట్లు, కాకినాడ జిల్లాకు రూ.21.92 కోట్లు, ఏలూరు జిల్లాకు రూ.19.96 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.6.61 కోట్ల చొప్పున చెల్లించనున్నట్లు మనోహర్ వెల్లడించారు. సుమారు 50 వేల మంది రైతులకు ఉపశమనం కలిగేలా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రైతులకి మిగిలిన బకాయిలు కూడా కొద్ది రోజుల్లో చెల్లిస్తామని మనోహర్ వెల్లడించారు. దీంతోపాటు మరో రూ.2 వేల కోట్ల బకాయిలు బ్యాంక్ ఆఫ్ బరోడాకి కూడా ఇటీవలే చెల్లించినట్లు ఆయన గుర్తుచేశారు. వచ్చే మార్చి 31 నాటికి మరో రూ. 10 వేల కోట్లు బకాయిలు తగ్గించుకునే ప్రయత్నం చేస్తామన్నారు. బ్యాంకుల నుంచి కూడా ఈ మేరకు సహాయం కోరుతున్నట్లు పేర్కొన్నారు. పేదల పొట్ట కొట్టి, కోట్లు దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వ్యవస్థ ప్రక్షాళన జరిగే వరకు తనిఖీలు చేస్తూనే ఉంటామని మంత్రి హెచ్చరించారు. ప్రతి జిల్లాలో తనిఖీలు చేపట్టి బియ్యం మాఫియాను నిర్మూలిస్తామని అన్నారు. గత అరాచక పాలనలో రైతులు చితికిపోయారని, రైతుల నుంచి సేకరించిన ఆహారధాన్యాలకు సకాలంలో బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు.

## 'నీట్‌ను రద్దు చేయొద్దు' - సుప్రీం కోర్టును ఆశ్రయించిన 56 మంది ర్యాంకర్లు



దిల్లీ: నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. "పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలి" అని గుజరాత్‌కు చెందిన సిద్ధార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

## ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరాని వ్యక్తి జగన్ రెడ్డి ప్రత్తిపాటి



చిలకలూరిపేట:ఇటీవలి ఎన్నికల పోలింగ్‌లో ఈవీఎం ధ్వంసం చేసి, అడ్డొచ్చిన వారి నెత్తి పగలగొట్టిన నేరానికి జైలుకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని వెనకేసుకొస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు పల్నాడు జిల్లా తెలుగుదేశం సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఓడిపోయిన తర్వాత మొదటిసారి బయటకు వస్తునే జైలుతో తన యాత్రలు ప్రారంభించడం, అది కూడా డాన్ పరామర్శతో తన ఓదార్పులకు శ్రీకారం చుట్టడం బట్టే అతడి విపరీత మనస్తత్వాన్ని మరోసారి ప్రజల ముందు జగన్ బయటపెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన ఈవీఎంను పగలగొట్టింది కాక, అదేదో ఘనకార్యంలా మాట్లాడడం చూస్తుంటే జగన్ అసలు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరాని వ్యక్తిలా కనిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. అయిదేళ్లు అధికారమే అండగా మాచర్ల, పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లిసోదరులు చేసిన దారుణాలు, అవినీతి, అక్రమాలపై లోకం కోడై కూస్తున్నా వాళ్లేదో అమాయక చక్రవర్తులు, అన్యాయంంగా కేసులు పెట్టారని మాట్లాడడం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారాయన. ప్రజల్ని బెదిరించడం, దాడులు చేయడం, హత్యలు, ఖనిజవనరుల లూటీపై పిన్నెల్లి చేసిన నేరాలన్ని రుజువైతే జీవితకాలం అతడు జైల్లోనే గడపాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిజంగా వేధించాలనో, కక్ష సాధించాలనో అనుకుంటే ఈపాటికే ఒక్క వైకాపా నాయకుడు కూడా బయట తిరిగే పరిస్థితి ఉండదని, జైళ్లన్నీ కిక్కిరి ఉండేవన్నారు ప్రత్తిపాటి. కానీ విశాల దృక్పథం, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ కోసం ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఇప్పటికే అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రత్తిపాటి. ఏ రౌడీయిజం, గూండాయిజం, అరాచకాల్ని ప్రజలు తిరస్కరించారో కూడా గ్రహించకుండా జైలుతోనే తన మలివిడత ప్రయాణం మొదలు పెట్టడం దురదృష్టకర సంఘ టనగా అభివర్ణించారు. మాటల్లో మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ఇదే జగన్ అండ్ కో పీసీబీ ఫైల్స్ దగ్ధం, ఇన్నర్‌రింగ్ రోడ్ ఫైల్స్ కాల్చివేత సహా మరెన్నో విభాగాల్లో ఆధారాల మాయం , ధ్వంసం ద్వారా తమ భయాన్ని బయట పెట్టుకుంటున్నారన్నారు ప్రత్తిపాటి. అయితే వారు ఎన్ని చేసినా అయిదేళుగా చేసిన పాపాలకు వైకాపా నాయకులు, వారికి తోడుగా నిలిచిన దారి తప్పిన అధికారులు ఎవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

## యుద్ధం మొదలైంది.. గంజాయి కింగ్ పిన్‌లు ఎవరో తెలుసు

అమరావతి :ఏపీలో గంజాయిపై యుద్ధం మొదలైందని, గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని ఏపీ హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశంలో పాల్గొన్న మంత్రి వంగలపూడి అనిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. బోర్డర్ లలో చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచాలని, పటిష్టం చెయ్యాలని నిర్ణయించినట్టు తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసైతే వారి భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. కావున గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తామని వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి పంటను నాశనం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా సెబ్ కు ఎటువంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెట్టే వారిపైన ,రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి కింగ్ పిన్, కీ రోల్ పోషించే వారి డేటా ఉందన్నారు. మత్తు పదార్థాలను అలవాటును నియంత్రించే డి-అడిక్షన్ కేంద్రాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. యువతను గంజాయి, డ్రగ్స్ నుండి బయటకు తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్నవారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమని హోంమంత్రి అనిత అన్నారు. గంజాయి సాగుకు పెట్టుబడులు ఎవరు పెడుతున్నారు. డిఫాల్ట్ బెయిల్ మీద బయటకు వచ్చిన



వారు ఎవరనే దానిపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపటంలో భాగంగా ముందుగా వంద రోజులలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, గంజాయి సాగుపై సమాచారం ఇచ్చిన వారికి ప్రభుత్వం తరఫున తగిన బహుమతులు కూడా అందిస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు. గంజాయిని సమూలంగా నిర్మూలించటం కోసం కంకణబద్ధులై ఉన్నామన్నారు.

## దిల్లీ, హరియాణాల్లో వారితో పొత్తు లేనట్లే...! కాంగ్రెస్



దిల్లీ: కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్షాలు 'ఇండియా' కూటమిగా ఏర్పడి ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాయి. ఇదే ఉత్సాహంతో త్వరలో జరగనున్న ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే పొత్తుల విషయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీ, హరియాణాల్లో కాంగ్రెస్- ఆప్ లు కలిసి పోటీచేసే అవకాశం లేదని 'పీటీఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్‌సీపీ)లతో, ఝార?ండ్‌లో జేఎంఎంతో కలిసి బరిలోకి దిగుతామని తెలిపారు. "సార్వత్రిక ఎన్నికల కోసమే 'ఇండియా' కూటమి అని గతం లో చెప్పాను. అసెంబ్లీ ఎన్నికల విషయంలో ఫార్ము లా అంటూ ఏదీ లేదు. స్థానిక పరిస్థితులను బట్టి ఆయా రాష్ట్రాల పీసీసీలు, కూట మిలోని ఇతర భాగస్వామ్య పక్షాలు పొత్తుపై నిర్ణయం తీసుకుని ముందుకెళ్తాయి. పంజాబ్‌లో మా కూటమి లేదు. లోక్‌సభ ఎన్నికల్లో హరియాణాలో ఆప్‌కు ఓ సీటు ఇచ్చాం. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని భావించడం లేదు. దిల్లీలోనూ పొత్తు ఉండదని ఆప్ స్వయంగా చెప్పింది" అని జైరాం రమేశ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయగా.. పంజాబ్‌లో మాత్రం వేర్వేరుగా పోటీ చేసిన విషయం తెలిసిందే.

## టీడీఆర్ బాండ్లలో అక్రమాలపై విచారణ.. నివేదికలు వచ్చాకే చర్యలు



అమరావతి: తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నారాయణ అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'నెల్లూరు, కడపలే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. వాటిపై కమిటీలు వేశాం. ఆ నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. తణుకులో టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయి. రూ.36 కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700 కోట్లకు పైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చింది. దానిపై పూర్తిగా చర్చించిన తర్వాత వివరాలు వెల్లడిస్తాం. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారిదే తప్పు. అర్బన్ అథారిటీ కడుతున్న ఇళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. సీఎం చంద్రబాబుతో చర్చించిన తర్వాత వాటిపై ముందుకెళ్తాం. గత ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సిన నిధులను దారి మళ్లించింది. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ బ్యాంక్ నుంచి రూ.5, 300 కోట్లు తీసుకొచ్చాం. ఆ మొత్తం 2019 ఫిబ్రవరిలో మంజూరైంది. గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో వైకాపా ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లే ఖర్చు చేసింది. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవి. ఆ ప్రాజెక్టు గడువు పెంచమని లేఖ రాశాం. అమృత్-1, అమృత్-2 తాగునీటి ప్రాజెక్టుల నిధులు కూడా వినియోగించలేదు. 15వ ఫైనాన్స్ కమిషన్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లకు పైగా వస్తే దానికి మ్యాచింగ్ చేయలేదు. బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 9 లక్షల టిడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు" అని మంత్రి నారాయణ తెలిపారు.

# డయేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉంది



రాయల్ జర్నలిజం (కలికిరి) జూన్ 4 : డి.ఐ.ఓ. డాక్టర్ ఉషశ్రీ కలికిరి మండలం లోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని గుండ్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న 104 వైద్య సేవలను మరియు పెద్దల బి.సి.జి. టీకాల కార్యక్రమమును అన్నమయ్య జిల్లా డి.ఐ.ఓ (జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి) డాక్టర్ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ 0 నుండి 05 సంవత్సరాలలో పిల్లల గృహ సర్వేలు నిర్వహించి ఓ. ఆర్.ఎస్ క్యాంపెయిన్ మరియు డమాస్టేషన్ చేయాలని స్టాఫ్ డయేరియా గురించి వివరించారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు యం.ఎల్. హెచ్. పి. లు స్టాప్ డయేరియా గురించి ఓ.ఆర్. ఎస్. మరియు జింక్ టాబ్లెట్స్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని ఓ. ఆర్. స్ కార్నర్స్ ఎక్కువ సంఖ్యలో పెట్టాలని గ్రామాలలో ఇంటి పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని బాలింత సంరక్షణను పాటించాలని సురక్షితమైన ఆహారము మంచి నీరు బిడ్డలకి ఇవ్వాలని పాలిచ్చే తల్లులు ఆవశ్యకతను గురించి తెలియపరచాలని తెలిపారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని ఎలా తయారుచేసుకోవాలి అని మరియు చేతుల శుభ్రత లోని 6 దశలను చేసి చూపించారు. అనంతరం డయేరియా నియంత్రణ కార్యక్రమం యొక్క బ్యానర్, పోస్టర్స్, బ్రోచర్లు ఆవిష్కరించారు.. మరియు పెద్దలకు బి.సి.జి.వ్యాక్సిన్ వేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చిన్న రెడ్డెప్ప, పర్యవేక్షకులు నాగిరెడ్డి, హేమలత, ఎమ్.ఎల్. హెచ్. పి.నాగవేని, ఏ.ఎన్.ఎమ్. ప్రభావతి ఆశా కార్యకర్తలు రెడ్డి కుమారి, వెంకటలక్ష్మి, దివ్య పాల్గొన్నారు.

# కారంచేడు ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (కారంచేడు) జులై 4 : కారంచేడు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో బాబురావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, మండల ఈ ఆర్ డి ఓ రమేష్ బాబు, మండల పరిపాలన అధికారి పి లక్ష్మీనారాయణ మండల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిటీష్ సామ్రాజ్యానికి ముచ్చెమటలు పట్టించిన యోధుడు అల్లూరి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : సూర్యలంక రోడ్ లోని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి శాసన సభ్యులు వేగేసన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమానికి అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజాలు వేశారని, స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెల్లదొరలను గడగడ లాడించి రేపటి తరానికి పూర్తి ప్రదాత తెలుగు పౌరుషం మన్యం పాలిట ప్రత్యక్ష దైవం అల్లూరి అని అన్నారు. స్వతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలు, ధైర్య సాహసాలు భరతమాత బిడ్డలమైన మనము గర్వపడాలి పేర్కొన్నారు. జయంతి కార్యక్రమంలో మంతెన ఆనంద గజపతి రాజు అధ్యక్షులు, కె. భాస్కర రాజు, పి. శివాజీ రాజు, జి. రామకృష్ణంరాజు, జెడి ప్రసాద్, కరెంటు శ్రీను, ధర్మారావు, పి. నరసింహ మూర్తి రాజు, కళ్ళం హరినాధ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం , ఇనగంటి గాంధీ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రత్ ఒక్కరికి అందేలా కృషి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని జిల్లా నూతన కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గా శ్రీ వెంకట మురళి కలెక్టరేట్ లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ నుండి చార్జ్ తీసుకున్నారు. కలెక్టరేట్ లో మేళ తాళాలతో ఆయనకు ఘన ఆహ్వానం లభించింది. అనంతరం ప్రజలనుద్దేశించి మీడియాతో ఆయన మాట్లాడారు. బాపట్ల జిల్లాను మరింత అభివృద్ధిలోకి తీసుకువెళ్లడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కలిసి పని చేద్దామని నూతన కలెక్టర్ వెంకట మురళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం మేరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రులతో కలిసి చర్చించామన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, లక్ష్యాలను అధిగమించేలా యంత్రాంగం టీం వర్క్ గా పనిచేయాలన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు తగినట్టుగా ప్రభుత్వ ఉద్యోగులంతా క్రమశిక్షణ, జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా బాపట్ల జిల్లాలో అన్ని వనరులు లేవని విధులలో రాజీ పడరాదనన్నారు. నిజాయితీ, బాధ్యతతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలన్నారు. అనంతరం నూతన కలెక్టర్ వెంకట మురళిని అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, దుశాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి

## ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద వర్ధంతి




రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 4 : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి మరియు ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద వర్ధంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి బ్రిటిష్ వారిపై పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేశాడన్నారు. రెండేళ్లపాటు బ్రిటిష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసి మన్యం ప్రజలతో కలిసి పలు పోలీస్ స్టేషన్లపై దాడి చేసి బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేక స్వయంగా లొంగిపోయి బ్రిటీషర్ల చేతిలో అల్లూరి ప్రాణాలు కోల్పోయాడన్నారు. భారతీయ ఆధ్యాత్మికత, విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అని అన్నారు. తన బోధనలతో యువతలో స్ఫూర్తిని, చైతన్యాన్ని నింపిన యుగ పురుషుడన్నారు. యువతకు స్వామి వివేకానంద ఆదర్శంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, బేబీ ప్రసన్న, వినయ, సత్యమ్మ,రేఖ, గిరిజారాణి, శోభన, శైలజ, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కై పోరాటం చేస్తూ తన ప్రాణాలను విడిచిన గొప్ప నేత వంగవీటి మోహన రంగా అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. స్వర్గీయ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక భీమావారిపాలెంలో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మహా నాయకుడు వంగవీటి మోహన రంగా జయంతిని అందరితో కలిసి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అటువంటి నాయకుడిని రాష్ట్ర ప్రజలు కోల్పోవడం మన దురదృష్టం అన్నారు. ఆనాడు విజయవాడలో పేద ప్రజలకు





ఎంతో మేలు చేయాలని ఎంతో కృషి చేసిన వ్యక్తి వంగవీటి మోహన రంగా అని తెలిపారు. కొండ చర్యల ప్రాంతాల్లో నివసించే పేదలకు ఇళ్ళు కల్పించేందుకు మరియు ఇతర సమస్యలపై ఆనాటి ప్రభుత్వంపై పోరాడిన దమ్మున్న నాయకుడు అని తెలిపారు. ప్రశ్నించే తత్వం మరియు ప్రజలకు అండగా నిలిచే గుణం కలిగిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన రంగా ఇప్పుడు మన మధ్య లేకపోవడం ఎంతో బాదకలిగించే విషయమన్నారు. నేటి యువత వంగవీటి మోహన రంగా ఆశయాలను స్ఫూర్తిగా తేసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. బాపట్ల బాపట్ల పట్టణ మాజీ చైర్మన్ జిట్టా ప్రమీల రాణి, బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, కాపు సేవ సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు సేవా సంఘం ఉపాధ్యక్షులు ఇనపగుళ్ళ రంగారావు, కార్యదర్శి కొటికలపూడి సురేష్, రౌతు రామాంజనేయులు, లక్కావుల వెంకట్రావు, కర్లపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, చిలకల సురేంద్ర, తెదేపా నాయకులు మరియు మాజీ మునిసిపల్ వైస్ చైర్మెన్ నరాలశెట్టి ప్రకాష్, అంకిరెడ్డి రవికుమార్, గిరిజరాణి, కత్తి నాగలక్ష్మి మాజీ కౌన్సిలర్లు, జనసైనికులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అల్లూరి సీతా రామ రాజు జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి త్యాగాన్ని స్మరించుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించి, పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో నివాసం ఉన్నారని, అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడని, అతని వీరోచిత



సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేసినాడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణత్యాగానికి సిద్ధపడి 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచి శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని తెలిపారు. నేడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకోవడం ఎంతో గర్వంగా వున్నదన్నారు. గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకొని సమాజంలో జరిగే అన్యాయాలను ఎదిరించి మంచివైపు నిలబడాలని, సమాజంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దిన్, సిఐ శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య 61వ వర్ధంతి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : జాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేశారు పింగళి వెంకయ్య అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డా. పిసి సాయిబాబు అన్నారు. పింగళి వెంకయ్య 61వ వర్ధంతి సందర్భంగా గురువారం పోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయి బాబు మాట్లాడుతూ దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగువారి ఘనతను చాటుతుందన్నారు. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులని ఆయన తెలిపారు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతు లను ఆర్జించి పెట్టిన పింగళి రుణం మనం తీర్చుకోలేనిదన్నారు. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారని వివరించారు. ఎన్నో ఏళ్లు శ్రమించి, అనేక దేశాల జెండాలు పరిశీలించి మన దేశ జాతీయ పతాకాన్ని ఆయన రూపొందించారన్నారు. స్వాతంత్ర సమరంలో పోరాటానికి ఆ ఆయుధాన్ని మనకు అందించారని తెలిపారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రధమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ శాక అంకిత భావంతో విధులు నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : అంకితభావంతో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేవిధంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన ఏం. శ్రీనివాసరావు, బి.సీతారామిరెడ్డి, డి.చిరంజీవి, యు.ప్రసాద్ రావు, ఎమ్.రవి నాగేంద్ర బాబు అను ఈ 5 మంది పోలీస్ సిబ్బందిని గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి పొందడం ద్వారా పెరిగిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. పోలీస్ శాఖలో సంయమనంతో వ్యవహరించడం అత్యంత కీలకమని సూచించారు. అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# స్వాతంత్రోద్యమానికి అల్లూరి సీతారామరాజు ఏపీ రాష్ట్రంలో బీజాలు వేశారు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : స్వాతంత్రోద్యమానికి అల్లూరి సీతారామరాజు ఏపీ రాష్ట్రంలో బీజాలు వేశారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుడు జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజదిబోరా, కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కలక్టర్ చామకూరి శ్రీధర్‌కు వీడ్కోలు సభ

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : జిల్లా సంయుక్త కలెక్టర్ గా చామకూరి శ్రీధర్ నిబద్ధతతో పని పనిచేసి జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట మురళి కి ఆహ్వానం, పదోన్నతిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న చామకూరి శ్రీధర్ కు వీడ్కోల సభ గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ ను కలెక్టర్ వెంకట మురళి ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు కలిసి బహుమతులు, జ్ఞాపికలు, పుష్పమాలలు, దుశాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన కలెక్టర్ కు ఘనంగా ఆహ్వానం పలుకుతూ సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగంలో కష్టనష్టాలను ఒకేలా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. మన విధి నిర్వహణలో ప్రణాళిక, లక్ష్యం ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో జవాబుదారి తనంతో ఎలా పని చేస్తామో.. వ్యక్తిగత జీవితానికి అంతే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా సంయుక్త కలెక్టర్లుగా పని చేసే సమయంలో మంచి సత్సబంధాలు ఉన్నాయన్నారు. పాత జ్ఞాపకాలను ఆయన మననం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తారని



కితాబిచ్చారు. నైపుణ్యాలున్న వారికి సూచనలు చేస్తే పరిపాలన సులభతరం అవుతుందన్నారు. భావి జీవితం మరింత ఉన్నతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు, అధికారులు, ఉద్యోగుల సహకారం ఎన్నటికీ మరువలేనని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకురి శ్రీధర్ తెలిపారు. బాపట్ల జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల జిల్లా ఒకటి నుంచి మూడు స్థానాల్లో నిలిచేదన్నారు. ఉన్నత ఆశయంతో అధికారులు, ఉద్యోగులు కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. అధికారులంతా బాధ్యతతో పనిచేయడం ద్వారానే అన్నింటిలో జిల్లా పురోగతిలో పయనించిందన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరవేయడంలో అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. ఎన్నికలలో అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి లక్ష్యం ఉండాలి, ప్రణాళిక బద్ధంగా వెళ్లాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం సర్కారీ ఉద్యోగంలోనే ఉంటుందని, ఇష్టంతో పనిచేస్తే మనం అనుకున్న లక్ష్యాలను అధిగమించవచ్చని స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. మంచి ఆశయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పరిపాలన వ్యవస్థలో అధికారులందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో మంచి పేరు తెచ్చుకున్న అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ నిలిచారని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అన్నారు ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని కితాబిచ్చారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, ఎన్నికల సమయంలోనూ అధికారులకు చక్కగా సూచనలు చేయడం ఆయన ప్రత్యేకత అని జిల్లా అధికారులు ప్రశంసించారు. పరిపాలన వ్యవస్థలో అత్యంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, జి రవీందర్ జి సూర్యనారాయణరెడ్డి, హేలా షారోన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూని నివారిద్దాం



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 4 : డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతపర్తి పరిధిలోని గండబోయిన పల్లి, కొత్త మంచూరు గ్రామాల్లో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం గురించి డెంగ్యూ లక్షణాలు గురించి, చికిత్స నివారణ గురించి అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్శ్రీవిద్య పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈసందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం అంటు కలిగిన ఏడీస్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చేయడం జరుగుతుంది డెంగ్యూ కారక క్రిమి ఆర్బో వైరస్.

**డెంగ్యూ లక్షణాలు**

తీవ్ర జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వికారం, చర్మం పై దద్దర్లు, అలసట ఉన్నట్లు అయితే వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ గారిని సంప్రదించాలి. పై లక్షణాలు ఉన్నట్లు అయితే హాస్పిటల్ వైద్యని సలహా మేరకే చికిత్స చేయించుకోవాలి. రక్త కణాలు తగ్గి డెంగ్యూ షాక్ సిండ్రోమ్ వచ్చి సీరియస్ అయేప్రమాదం ఉంది.

**డె%శీ%గ్యూ నివారణ చర్యలు**

దోమలు కుట్ట కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి లోపల దోమతరాలు వాడుకోవాలి, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలి, నిలువ నీటిలో దోమలు పెరగకుండా నివారణచర్యలు చెప్పటాలి, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి బొండాలు పాత రోళ్లు. పాత కూలర్స్ పగిలిపోయినా వస్తువులు, పాత టైర్లు, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రతి శుక్రవారం ఫ్రై డే, డ్రై డే వేక్టర్ కంట్రోల్ హైజిన్ పై ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజల సహకారంతో డెంగ్యూ నివారిద్దాం. ప్రతి ప్రాథమిక కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో డంగ్యూ రక్త పరీక్షలు ఎం ల్ హెచ్ పి లు ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి ఆరోగ్య కార్యాకర్తలు వాణి. రాణీ, భారతమ్మ, యం.ల్.హెచ్.పి లు మౌనిక, వనిత, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై సంపూర్ణత సాదించండి

## జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి పిలుపు

రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూలై 04 : సంపూర్ణత ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రత,తినే ఆహారపు అలవాట్లును పెంపొందించుకున్నప్పుడే ఆరోగ్యాంగా ఉంటారని అన్నమయ్య జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ అంగళ్లులో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత ఆరోగ్య అభియాన్ ను ప్రధానమంత్రి నరేంద్రమోడి జనవరి-07, 2023 న దేశవ్యాప్తంగా 500 మండలాల్లో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమము" ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7 జిల్లాలు 15 మండలాలు ఎంపిక చేశారని అన్నారు.అందులో కురబలకోట ఎంపిక చేశారని అన్నారు.ఈ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సుపరిపాలనలో ప్రజల భాగ్యస్వామయం అలాగే జీవన ప్రమాణాలు పెంపాదించడంలో వారికి అందుతున్న ప్రభుత్వ సేవలును మారుమూల గ్రామీణ ప్రాంతాల వారికి అందించాలి. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలు ద్వారా ప్రజలలో భాగ్యస్వామ్యం మరియు చైతన్యాన్ని పెంపాదించాలని వివరించారు.కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వం సమన్వయంలో జులై 1 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 తేది వరకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమములో 40 సూచికలు ఉండగా ఈ 3 మాసాలు 6 సూచీకలను ప్రచార ఉద్యమంగా చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా సంపూర్ణతను సాధించాలని అన్నారు. అవి నిర్ణీత సమయంలో గర్భవతులు నిర్ధారణ నమోదు, గర్భవతులుకు పోషణ సరఫరా, 30 సం!!లు పైబడిన వారికి అధికరక్తపోటు, మధుమేహం నిర్ధారణ పరీక్షలు, వ్యవసాయ భూమి నాణ్యత పరీక్ష మరియు స్వయం సహాయక సంఘాలును పునరుద్దిపించడం.ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామపెద్దలు, ప్రజల సహారంతో "సంపూర్ణత అభియాన్ సాధించాలని కోరారు.అలాగే ఈ కార్యక్రమం లో అంగన్ వాడి వర్కర్స్ చిరుదాన్యల ద్వారా చిరు వంటలు స్టాల్స్ గా పెట్టి అందరిని



నోరూరించాయి.ఈ స్టాల్స్ లో వుండే చిరు వంటలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.సి సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ ,సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్ రెడ్డి ,సెక్రటరీ శేషగిరి కుమార్, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్,ఎం.ఈ.ఓ ద్వారకనాథ్,శ్రీనివాసులు,ఎ. పి.ఎం నీరజ ,ఎ. పి.ఓ వెంకటేష్,అగ్రికల్చర్ అధికారి రాధ,సి.డి.పి.ఓ గ్రామ సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 4 : నీట్ పరీక్షను రద్దు చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ రాయచోటి నియోజకవర్గం లో విజయవంతం అవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఎస్ఎఫ్ఐ రాయచోటి నాయకులు నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే ఆంధ్రప్రదేశ్



రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా నాయకులు ప్రశాంత్ కార్తీక్ వాసుదేవ నాయక్ సతీష్ నాయక్ ప్రవీణ్ రమణ రాంబాబు రెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 17 నెలల జీతం ఇవ్వండి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 4 : ప్రకృతి వ్యవసాయ సిబ్బంది17 నెలల బకాయి జీతాల కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగింది . గురువారం ప్రకృతి వ్యవసాయ అన్నమయ్య జిల్లా ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెండింగ్ వేతనాల కోసం నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవేతనం లేక మా కుటుంబాల పోషణ, మా పిల్లల చదువులు,ఆరోగ్యం మరియు మా కుటుంబ అవసరాలకు చాలా ఇబ్బందులు పడుతున్నదృష్ట్యా, జిల్లా అధికారులు మరియు రాష్ట్ర అధికారుల దృష్టికి పలు దఫాలుగా మా సమస్యలు విన్నవించినప్పటికి గౌరవ వేతనాలు మేము వేయబోతున్నాము అధైర్య పడవద్దు అని పదేపదే హామీ ఇస్తూ కాలయాపన చేస్తూ 17 నెలల గౌరవ వేతనాలు ఏ.పి.సి.ఎన్.ఎఫ్ ప్రాజెక్టు వారు జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సంఘంజిల్లాఅధ్యక్ష కార్యదర్శులు మధుకర్ సిద్దయ్య లు మాట్లాడుతూ ఇప్పటికైన మా 17 నెలల బకాయి వేతనాలు ఇచ్చి ఆదుకోవాలనితెలిపారు.పిల్లల చదువులకు ఇంటిఅద్దెలతో పాటు చేసిన అప్పుకు వడ్డీ చెల్లించలేక ఇక్కట్లకు గురవుతున్నట్టు తెలిపారు. జేసీ గారుపెండింగ్ జీతాల విడుదలకు అధికార యంత్రాంగం తో మాట్లాడి పరిష్కారం కొరకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్ కు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగి%శీ%దన్నారు. పెండింగ్ జీతాల కొరకు దశల వారి ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధనశేఖర్, యస్



వి రమణ, రామాంజులు, కృష్ణయ్య వెంకటరామిరెడ్డి లతో పాటు ప్రకృతి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి - శాసన సభ్యులు నల్లారి

## పచ్చగా ఉండే పట్టణానికి మచ్చ తెచ్చిన వారిని వదిలిపెట్టను.!



రాయల్ జర్నలిజం (కలికిరి) జూన్ 4 : కలికిరి పట్టణంలోని స్థానిక ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండల శాఖ అధికారులను కోరారు. ఆయన పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలు పొందడంతో తొలిసారి కలికిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం రావడంతో ఆయనకు మండల శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. నేడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పఠానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం,మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడి అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు అంటూ కొనియాడారు. అనంతరం మండల శాఖ అధికారులతో స్థానిక సమస్యలపై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గడచిన ఐదేళ్లు పట్టణంలో ఎక్కడి పనులు అక్కడే అగాయని, అభివృద్ధి పడక వేసిందని అన్నారు. కలికిరి పట్టణానికి నల్లారి కుటుంబ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి,కేంద్ర, రాష్ట్ర, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసి పట్టణంలోని భూములకు విలువలు వచ్చేటట్టు చేశామని అన్నారు. వైసీపీ నాయకులు గ్యాంబ్లింగ్, బెట్టింగ్ లాంటి అసాంఘీక కార్య కలాపాలకు అడ్డాగా మార్చారని,పచ్చగ ఉండే పట్టణానికి మచ్చ తెచ్చారని మండిపడ్డారు. అంతే కాకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి మీ చేత కూడా తప్పులు చేయించారని, అవన్నీ నా దృష్టికి వచ్చాయని అన్నారు. అధికారం ఎవ్వరికి శాశ్వతంకాదని ప్రజలు అధికారాన్ని ఇచ్చేది సేవ చేయడానికి మాత్రమేనని తమ స్వప్రయోజనాల కోసం కాదని అన్నారు. పట్టణ, గ్రామ శివారుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై దృష్టి సారించి తమ వరకు ఫిర్యాదులు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, టీడీపీ బిజెపి,జనసేన నాయకులు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన గువ్వల శ్రీకాంత్ రెడ్డి



అమరావతి తాడేపల్లి నివాసం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి సభ్యులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసం నందు కలిశారు.ఇ టీవల జరిగిన ఎన్నికల ఫలితాల అనంతరం శింగనమల నియోజకవర్గంలో జరిగిన దాడులు, మరికొన్ని పార్టీకి సంబంధించిన పలు విషయాలు వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు.

# వ్యవసాయ శాఖ అధికారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూలై 4 : పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రైతులకు నాణ్యమైన ఎరువులు మరియు విత్తనాలు సకాలంలో అందేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ అధికారులు నిత్యం అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

రాయల్ జర్నలిజం (రాజంపేట) జూలై 4 : నీట్ మరియు నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల వేదికగా గురువారం దేశంలో విద్యాసంస్థలన్నీ ఎల్.కేజీ నుండి పిజి బందుకు పిలుపునివగా రాజంపేట పట్టణంలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ అలానే ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో మూసి వేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడియస్ యూ) మరియు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర నేతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఎన్.టి.ఏ ను పునరుద్ధరించవలసిన అవసరం ఉందని చెప్పారు కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గాని నీటి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని గానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యం అని వారు అన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు



కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలలు మూసివేత ఆపాలని వారు నినాదాలు ఇస్తూ డిమాండ్ చేశారు, జూలై 4వ తేదీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు విద్యార్థి సంఘాలు నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. నీట్ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం జూన్ నెల 14న విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణలో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు జూన్ నెల 4వ తేదీన విడుదల చేయడం అనేక అనుమానాలకు దారితీస్తున్నాయని తెలిపాడు. పరీక్షలో కొంత మంది విద్యార్థులకు 718, 719, 720/720 మార్కులు ఎలా వచ్చాయని ఎన్.టి.ఏ ఏజెన్సీని ప్రశ్నించారు. యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు దులిపెసుకునే ప్రయత్నం వేస్తూ దాటివేసే ధోరణిలో ఉందన్నారు. అలాగే గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజ్ నియమనిబంధనలలో లేకున్నా ఎలా కలిపారని ప్రశ్నించారు. విడుదలైన పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో వరుసగా ఉన్న విద్యార్థలకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపుతుందన్నదని తెలిపారు పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం ఎన్డీఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నరని వారు వాపోయారు. అలాగే ప్రవేశ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్లో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ మరియు ఎస్ఎఫ్ఐపట్టణ నాయకులు నాని, సుదర్శన్, యశ్వంత్, ప్రవీణ్, కుమార్, సాయి ఇమ్రాన్, చందు, ప్రసాద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 4 : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ కారణంగా మండలంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలంమైందని తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, బాధ్యత రాహిత్యంతో పరీక్షలు నిర్వహించారు. నీట్ పరీక్ష లీకేజీ తెర వెనుక కుంభకోణం నీట్ పీజీ పరీక్షను 12 గంటల ముందు వాయిదా వేయడం యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థులలో తీవ్ర ఆందోళన కలిగించింది నీట్ స్కాంపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా తయారు చేశారు. ఎన్డీఏ వ్యవస్థను రద్దు చేయాలి అని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఇటీవల నెట్,నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి అని పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తిసుకోవాలి అని డిమాండ్ చేస్తూ కేంద్ర యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలని,నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల



అధ్యక్షులు సహాయ కార్యదర్శి రేవంత్ ,సురేష్ , బాలయ్య , మనికంట , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల చెరువు టన్నెల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పై హర్షణీయం

## వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 4 : గువ్వల చెరువు టన్నెల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న గువ్వల చెరువు ఘాట్ టన్నెల్ నిర్మాణానికి 2024-2025 సంవత్సర ప్లాన్ లో రూ వెయ్యి కోట్ల నిధులతో అప్రూవల్ కావడం హర్షణీయమన్నారు. 2021 వ సంవత్సరంలో ఎంపీ మిథున్ రెడ్డి, తాను కలసి ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలసి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు వెంటనే స్పందించిన నితిన్ గడ్కరీ గువ్వల చెరువు టన్నెల్ ఫైలును పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. 2022 వ సంవత్సరంలో సర్వే చేయించారన్నారు. 2023 వ సంవత్సరంలో టెండర్ పిలవడం జరిగిందన్నారు. సర్వే ప్రకారం 6 కిమీ రోడ్డు ఉన్న రోడ్డులో ఇరువైపులా అప్రోచ్ రోడ్డు ,దాదాపు 2.50 కిమీ మేర టన్నెల్ వుంటుందన్నారు. కడప రోడ్డులోని సుగాలి బిడికి నుంచి ఘాట్ లోని ఆఖరి మలుపులో జాయిన్ అవుతుందన్నారు. ఈ డిసెంబర్ లోగా ఖచ్చితంగా టెండర్ పిలుస్తారని ఎన్ హెచ్ అధికారుల ద్వారా తెలుసుకున్నామన్నారు. టన్నెల్ నిర్మాణానికి సహకరించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఈ టన్నెల్ నిర్మాణం త్వరితగతిన పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగవడమే కాకుండా, ప్రమాదాలు చాలా వరకు తగ్గి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ టన్నెల్ నిర్మాణం ఈ ప్రాంత వాసులకు మంచి శుభవార్త అని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ అధికారులుకు కృతజ్ఞతలు తెలుపుచూ, టన్నెల్ నిర్మాణ పనులుకు సంబంధించి టెండర్ పక్రియను త్వరితగతిన పూర్తిచేసి, త్వరగా పనులును ప్రారంభించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# వ్యవసాయ-పారిశ్రామిక రంగాల కోసం దేశ, రాష్ట్ర పాలకులు కృషి చేయాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 04 : దేశంలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం శీఘ్రంగా అభివృద్ధి చెందడం కోసం దేశ రాష్ట్ర పాలకులు కృషి చేయాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కే .విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బాపట్ల అంబేద్కర్ భవనంలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్ అధ్యక్షతన నిరుపేదల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని విదేశీ దోపిడి పోయిందని ,స్వదేశీ దోపిడీ కూడా లేదని చెప్పే పాలకుల ఊకదంపుడు ఉపన్యాసాలే ప్రజల జీవనానికి హాని చేస్తున్నాయి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు సన్నా, చిన్నకారు రైతులు కౌలు రైతులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన కొద్ది పాటి ఫలాలను కూడా నిరుపేదలకు, పేదలకు, సాపేక్ష పేదలకు




అందించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయని అన్నారు. తక్షణమే పేదరిక నిర్మూలన కోసం రైతాంగ సమస్యలకు పరిష్కారం కోసం ముఖ్యంగా ఆదివాసీలు గిరిజనుల సమస్యలకు పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మేకల ప్రసాద్ మాట్లాడుతూ దేశభక్తుడు అల్లూరి ఆశయాలను లక్ష్యాలను నిరుపేదలైన, ఆదివాసీలు, గిరిజనులు ఇతర నిరుపేదలు, పేదలకు వర్తింప చేయడంలో ప్రభుత్వాలు మొండి వైఖరిని అనుసరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా భూమిలేని పేదలను గుర్తించి వారి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు .అలాగే ప్రభుత్వభూమిలో నివాసం ఉంటున్న పేదలను గుర్తించి వారికి నివేశన స్థలాల పట్టాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని పిలుపునిచ్చారు .తీర ప్రాంతంలో పరిశ్రమల నిర్మాణం చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సి. హెచ్. కేశవులు, ఏ.ఐ.కే.ఎం.ఎస్ మాజీ నాయకులు ఎం.పీ రంజాన్, పి.ఓ.డబ్ల్యు నాయకులు ఎస్ .కే .అజిత, అరుణోదయ సాంస్కృతిక నాయకులు మిక్కిలి .ఏసుమణి, గణపవరం ఏఐకెఎంఎస్ నాయకులు దేవరకొండ సుబ్బలమ్మ, నాగమణి ,కొల్లా వెంకయ్య కాలనీ నాయకులు ఎస్ డి నాగూర్బి,తదితరులు పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ముందుగా అల్లూరి సీతారామరాజుకి రెండు నిమిషాలు మౌనం పాటించి, జోహార్లు తెలిపారు

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

భీమవరం,జులై 4:విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టరు సి నాగరాణి అన్నారు .గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రామరాజు జయంతి మహెూత్సవాలు ఘనంగా జరిగాయి. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టరు సి.నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తెలుగు కుటుంబంలో జన్మించి, మన పశ్చిమగోదావరి జిల్లా నివాసి అగుట మనందరికీ గర్వకారణమని అన్నారు. 18 సంవత్సరాల వయస్సులో సన్యాసం స్వీకరించి, భారతదేశంలో అణగారిన గిరిజన ప్రజల ఆకర్షణీయమైన నాయకుడిగా ఎదిగి వారి సంక్షేమానికి ఎంతో పాటు పడ్డారన్నారు. ఆయన తిరిగి ప్రదేశాలలో నేను విధులు నిర్వహించడం నాకు ఎంతో అనుభూతిని కలిగించిందన్నారు. జీవితంలో మరువలేనని జ్ఞాపకాలని వారు విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తిఅని అన్నారు. అల్లూరి సీతారామ రాజు బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా తన దళాలను పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని తూర్పు కనుమల ప్రాంతం నుండి బహిష్కరించే లక్ష్యంతో నడిపించారాన్నారు. తిరుగుబాటు సమయంలో అతను తన తక్కువ సన్నద్ధమైన దళాల కోసం తుపాకీలను సంపాదించ డానికి అనేక పోలీస్ స్టేషన్లపై దాడులకు నాయకత్వం వహించిన వీరుడు అన్నారు. ప్రతి దాడి తర్వాత అతను అక్కడ తన దోపిడి వివరాలను పోలీసులకు తెలియజేస్తూ తన సంతకంతో స్టేషన్లో వ్రాసిన నోట్ను వదిలివేసేవాడని, ముందుగా సమాచారం ఇచ్చేవాడని అంత ధైర్యవంతుడు అని అన్నారు. దేశం కోసం పోరాడి కేవలం 27 సంవత్సరాలు వయసులోనే ప్రాణాలర్పించిన అల్లూరి అని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ మన్యం వాసుల కష్టాలను కడతెర్చడానికి తెల్లదొరల దోపిడీ ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచిపోరాడిన గొప్ప యోధుడు అల్లూరి అని అన్నారు. గిరిజలకు చదువు నేర్పించి, వారికి ఉన్న హక్కులను వివరించి వారిలో ధైర్యాన్ని పెంపొందించి అన్యాయాన్ని ఎదిరించే విధంగా తయారు చేశారని జిల్లా జాయింటు కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్య అన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 4 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మన్యం వీరుడు,అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ప్రజా ప్రతినిధులు అధికారులు అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి శివశంకర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, (1897 జూలై 4 - 1924 మే 7) భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణారెడ్డి,ఎంపీడీవో భాను ప్రకాష్,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, నడుంపల్లి రమేష్, క్రిష్ణప్ప, చిన్ను స్వామి, మాజీ జెడ్పిటిసి శివశంకర్, చిన్నాలప్ప, రాధారెడ్డి,దళిత నాయకులు బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్లకు పలు సూచనలు చేసిన సిడిపిఓ సుజాత



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 4 : రామసముద్రం మండల హెడ్ క్వార్టర్ లో సిడిపిఓ సుజాత అంగన్వాడీ వర్కర్లందరికి సమావేశం నిర్వహించారు. సందర్భంగా సిడిపిఓ సుజాత మాట్లాడుతూ ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రం ఓపెన్ లో ఉండాలని,ఆయా మరియు కార్యకర్త ఇద్దరూ యూనిఫాంలో ఉండాలని,మెనూ ప్రకారం పిల్లలకి ఫుడ్ పెట్టాలని అన్నారు. అలాగే 9 నుంచి 10 గంటల లోపు ఎగ్గు పెట్టి మధ్యాహ్నం 12 నుండి ఒక గంటలోపు పిల్లలకి భోజనం పెట్టాలని,మూడు నుంచి నాలుగు లోపల పాలు కాంచి తాపించాలని అన్నారు. అదేవిధంగా సెంటర్లో రిజిస్టర్ ప్రకారం స్టాక్ అన్ని కూడా సక్రమంగా ఉండేలా టి హెచ్ ఆర్ తల్లులకి స్టాక్ వచ్చిన వెంటనే స్టాక్ పంపిణీ జరిపించాలని,కేంద్రం నందు పరిశుభ్రత పాటించి కేంద్రం చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని, సర్వేలో ఉన్న పిల్లలందరూ అంగన్వాడి కేంద్రమునకు వచ్చేలా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పిల్లలు తగ్గినచో తల్లుల సమావేశం ఏర్పాటు చేసి పిల్లలు కేంద్రానికి వచ్చే విధంగా చూసుకోవాలని, అలా రాణి పక్షంలో ఎక్కడైతే పాపులేషన్ ఉంటుందో అక్కడికి సెంటర్ సిట్టింగ్ చేయబడుతుంది అని అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేహించడమైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతమ్మ, చంద్రకాంత, బి పి సి కళ్యాణి హాజరైనారు.

# అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

## ఎంపీపీ కుసుమకుమారి



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 4 : ప్రతి ఒక్కరూ అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ కుసుమకుమారి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు అభివృద్ధి నివేదికను చదివారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎలాంటి సమస్యలతోనూ ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరిస్తూ ఎలాంటి భేదాభిప్రాయాలు, కక్ష్య సాధింపులు లేకుండ అభివృద్ధి బాటలో ముందుకు పోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరిస్తూ పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, ఇన్చార్జ్ ఎంపీడీవో భాను ప్రసాద్, డిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బ్రిటీష్ ఎన్నికల్లో భారతీయుల ఆధిపత్యం.. ఈసారి రికార్డులు బద్దలు కావడం ఖాయం



న్యూఢిల్లీ : యునైటెడ్ కింగ్‌డమ్(లో జూలై 4న సాధారణ ఎన్నికలు జరుగుతాయి. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు, ప్రధానమంత్రి రిషి సునక్ ప్రతిష్ట ప్రమాదంలో పడింది.వారు ఖచ్చితంగా తాము విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రతిపక్ష లేబర్ పార్టీకి ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా కనిపిస్తోంది. బ్రిటన్ ఎన్నికల ఫలితాలు ఈసారి చరిత్ర సృష్టించగలవని భావిస్తున్నారు. భారతీయ సంతతికి చెందిన ఎంపీల సంఖ్య ఈసారి అత్యధికంగా ఉండవచ్చు. ఈసారి 100 మందికి పైగా భారతీయ సంతతి అభ్యర్థులు యూకే ఎన్నికల్లో పోటీ చేశారు.

**బ్రిటన్‌లో భారతీయ మూలాలున్న రాజకీయ నాయకుల ఆధిపత్యం**

బ్రిటీష్ పార్లమెంట్‌లో 65 మంది నల్లజాతీయుల ఎంపీల్లో భారతీయ సంతతికి చెందిన 15 మంది ఎంపీలు ఉన్నారు. ఇందులో లేబర్ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, కన్జర్వేటివ్ పార్టీకి చెందిన ఏడుగురు ఉన్నారు. బ్రిటీష్ రాజకీయ చరిత్రలో 15 మంది భారతీయ ఎంపీల సంఖ్య ఖచ్చితంగా అత్యధికం, అయితే ఈసారి ఈ రికార్డు కూడా బద్దలయ్యే అవకాశం ఉంది. ఈసారి ఎన్నికల్లో 100 మందికి పైగా భారతీయ సంతతికి చెందిన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 2022లో మొదటి నల్లజాతీయుడైన రిషి సునక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

**బ్రిటన్‌లో భారతీయుల స్థితి**

బ్రిటన్ లో భారతీయ కుటుంబాలు బలమైన ఉనికిని కలిగి ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇక్కడ ఎక్కువ మంది అధిక ఆదాయ వర్గాలకు చెందిన వారే. యూకే జనాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, యూకే జీడీపీలో ఆరు శాతం కంటే ఎక్కువ మంది భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు సహకరిస్తున్నారు. 2024 యూకే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల్లో రికార్డు స్థాయిలో భారతీయ సంతతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**భారతీయ సంతతికి చెందిన ప్రసిద్ధ ముఖాలు**

2019లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో భారత సంతతికి చెందిన 15 మంది ఎంపీలు ఎన్నికయ్యారు. వీరిలో చాలా మంది మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. వీరితో పాటు భారతీయ సంతతికి చెందిన పలువురు తొలిసారిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇల్లింగ్ సౌత్‌లో పంజాబీ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈసారి ఇద్దరు బ్రిటీష్ సిక్కు అభ్యర్థులు సంగీత్ కౌర్ భైల్ మరియు జగిందర్ సింగ్ స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.జూలై 4న జరగనున్న ఎన్నికలలో ప్రముఖ బ్రిటీష్ ఇండియన్ అభ్యర్థులలో లేబర్ పార్టీ టిక్కెట్‌పై ఇస్లింగ్టన్ నార్త్ నుంచి పోటీ చేస్తున్న ప్రఫుల్ నర్గుండ్ కూడా ఉన్నారు. లేబర్ పార్టీ కోట ఐఫోర్డ్ సౌత్ నుంచి జాస్ అథ్వాల్, డెర్బీ సౌత్ నుంచి బైగీ శంకర్, సౌతాంప్టన్ టెస్టు నుంచి సత్వీర్ కౌర్, హడర్స్‌ఫీల్డ్ నుంచి హర్‌ప్రీత్ ఉప్పల్ పోటీ చేస్తున్నారు. ఇండోర్‌లో జన్మించిన రాజేష్ అగర్వాల్ మొదటిసారి లీసెస్టర్ ఈస్ట్ నుండి పోటీ చేస్తున్నారు. మరొక బ్రిటిష్ ఇండియన్, కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి శివాని రాజాతో పోటీ పడ్డారు. భారతీయ సంతతికి చెందిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్న ఈ నియోజకవర్గంలో పోటీ ఆసక్తికరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఎందుకంటే గోవాకు చెందిన మాజీ ఎంపీ కీత్ వాజ్ కూడా ఇక్కడ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

# జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్.. చంపాయ్ సోరెన్ రాజీనామా..!



న్యూఢిల్లీ : ఐదు నెలల జైలు జీవితం తర్వాత జార?ండ్ ముక్తి మోర్చా నాయకుడు హేమంత్ సోరెన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయన తిరిగి జార్ఖండ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నాడని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది.మీడియా నివేదికల ప్రకారం ఈరోజు రాంచీలో జరిగిన సమావేశంలో భారత కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత నాయకత్వ మార్పుకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జార?ండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జూన్ 28న సోరెన్ జైలు నుంచి విడుదలయ్యారు.జార?ండ్ ముఖ్యమంత్రి పదవికి చంపాయ్ సోరెన్ ఈ రాత్రి 8 గంటలకు రాజీనామా చేస్తారని మీడియా నివేదికలు తెలిపాయి. రాంచీలోని ముఖ్యమంత్రి నివాసంలో భారత కూటమి సమావేశం జరిగింది. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేయడం ఇది మూడోసారి అవుతోంది. జేఎంఎం లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో పార్టీ తమ శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్ పేరును ప్రతిపాదించింది. చంపై సోరెన్ ఈ సాయంత్రం గవర్నర్‌కు తన రాజీనామాను సమర్పించవచ్చని తెలుస్తోంది.చంపై సోరెన్ నివాసంలో జరిగిన సమావేశంలో హేమంత్ సోరెన్ తిరిగి రావడానికి అధికార కూటమి నేతలు అంగీకరించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జార్ఖండ్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, హేమంత్ సోరెన్ భార్య, ఎమ్మెల్యే కల్పనా సోరెన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అన్ని ముఖ్యమైన కార్యక్రమాలు ఈరోజు రద్దు చేసుకున్నారు. ముఖ్యమంత్రి మార్పు తథ్యమని తెలుస్తోంది. జార్ఖండ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జేఎంఎం ప్రధాన అభ్యర్థిగా హేమంత్ సోరెన్‌తో పోటీ చేయాలని యోచిస్తోంది.జార్ఖండ్‌లోని గొడ్డా నుంచి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సోషల్ మీడియా పోస్ట్‌లో జెఎంఎంను విమర్శించారు. “జార్ఖండ్‌లో చంపై సోరెన్ శకం ముగిసింది” అని ప్రకటించారు. “కుటుంబ ఆధారిత పార్టీలో కుటుంబానికి వెలుపల ఉన్న వ్యక్తులకు రాజకీయ భవిష్యత్తు ఉండదు. ముఖ్యమంత్రి భగవాన్ బిర్సా ముండా నుంచి స్ఫూర్తి పొంది అవినీతిపరుడైన హేమంత్ సోరెన్ జీకి వ్యతిరేకంగా నిలబడాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. ఛాంపాయ్ సోరెన్ (67) ఒక అనుభవజ్ఞుడైన నాయకుడు, పార్టీ వ్యవస్థాపకుడు, హేమంత్ సోరెన్ తండ్రి శిబు సోరెన్‌తో దశాబ్దాలుగా అనుబంధం కలిగి ఉన్నారు.

# సవాంగ్ రాజీనామా – వదిలేస్తారా ?



అమరావతి: ఏపీపీఎస్సీ ఛైర్మన్ పదవికి గౌతం సవాంగ్ రాజీనామా చేశారు. ప్రభుత్వం వెంటనే ఆమోదించింది. నిజానికి ఆయన రాజీనామా చేయకపోయినా ప్రభుత్వం ఏమీ చేయలేదు.కానీ జరగబోతోంది ఏమిటో తెలుసు కాబట్టి గౌతం సవాంగ్ రాజీనామా చేశారు. అయితే ఆయనను వదిలేస్తారా అంటే.. జరిగిన పరిణామాలు ఆయన నిర్వాకాలు గుర్తు చేసుకుంటే మాత్రం వదిలే అవకాశమే ఉండదని అనుకోవచ్చు.టీడీపీకి ఆయన ఏం చేశారన్న సంగతి పక్కన పెడితే.. వైసీపీ స్కాముల్లో ఆయన భాగస్వామ్యం అయ్యారు. గ్రూప్ వన్ పోస్టుల భర్తీ గోల్ మాల్ లో ఆయనది కీలక పాత్ర. టీడీపీ హయాంలో ఇచ్చిన ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ వాల్యుయేషన్ వైసీపీ వచ్చాక జరిగింది. రెండు, మూడు సార్లు వాల్యుయేషన్ చేయించి మార్కుల గోల్ మాల్ చేసి పోస్టులు అమ్ముకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కోర్టు ఆ గ్రూప్ వన్ ఎంపికల్ని కొట్టేసింది. అయితే డివిజన్ బెంచ్ మాత్రం స్టే ఇచ్చింది. టీడీపీ జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి ఆధారాలను కూడా బయట పెట్టింది. సీబీఐ విచారణకు డిమాండ్ చేసింది. ఇప్పుడు స్వయంగా అధికారంలో ఉన్నందున విచారణ చేయించడం ఖాయం. అదే జరిగితే మొదటి నిందితుడు సవాంగ్ అవుతారు.అదే సమయంలో డీజీపీగా ఉంటూ చాలా తప్పుడు పనులు చేశారు. ఏబీ వెంకటేశ్వరరావుపై కేసులను మోపేందుకు ఓ సంతకాన్ని ఫోర్జరీ కూడా చేశారని ఆరోపణలు ఉన్నాయి. వివేకా హత్య కేసులో బీటెక్ రవిని నిందితుడుగా మార్చేందుకు భారీ కుట్ర సవాంగ్ డీజీపీగా ఉన్నప్పుడు జరిగిందని కూడా టీడీపీ నేతలకు తెలుసు. ఇక టీడీపీ నేతలపై దాడులు.. చివరికి చంద్రబాబుపై రాళ్ల దాడిని ప్రజాస్వామ్య నిరసన అని చెప్పిన వ్యవహారంలోనూ ఆయనపై పీకల మీద దాకా కోపం ఉంటుంది. మరి యిప్పుడు ఆయన రాజీనామా చేసినంత మాత్రానే వదిలేస్తారా ?

# జగన్ గురించి సంచలన విషయాలను బయటపెట్టిన ఆరా మస్తాన్



అమరావతి : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని చవి చూసిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు చేసిన మెజార్టీ సర్వేలు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని తేల్చగా, కొన్ని సర్వేలు మాత్రం వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తాయని ప్రకటించాయి.అలా ప్రకటించిన సర్వేల్లో ఆరా సర్వే కూడా ఒకటి. ఆరా సంస్థల అధినేత ఆరా మస్తాన్ చేసే సర్వేకు ఓ నిబద్ధత ఉంటుంది. ఆయన చేసిన సర్వే ఒక్కటి కూడా ఫెయిల్ కాలేదు. కానీ ఏపీలో తిరిగి జగన్ సీఎం అవుతారని ఆరా మస్తాన్ చెప్పిన అంచనాలు తప్పాయి. ఆరా సర్వే ఫెయిల్ కావడంతో ఆరా మస్తాన్ తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు.టీడీపీ,జనసేన నేతలు సైతం ఆరా మస్తాన్‌ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పించారు. ఏపీలో వైసీపీ 110 సీట్లను గెలుచుకుంటుందని ఆరా మస్తాన్ తెలిపారు. తన సర్వే నిజం అవుతుందని.. మరోసారి జగనే సీఎం అని ఆయన బల్ల గుద్ది మరి చెప్పడం జరిగింది. ఆరా మస్తాన్ సర్వే తర్వాత వైసీపీ అనుకూలంగా భారీ ఎత్తున బెట్టింగ్‌లు కూడా జరిగాయి. అయితే ఎన్నికల ఫలితాలు ఆరా సర్వేకు పూర్తి విరుద్ధంగా వచ్చాయి. కూటమి ఏకంగా 164 సీట్లతో విజయం సాధించింది. అధికార వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం అయింది.దీంతో ఆరా మస్తాన్ చేసిన సర్వేపై అనుమానాలు మొదలైయ్యాయి. జగన్ ఒత్తిడితోనే ఆరా మస్తాన్ వైసీపీకి అనుకూలంగా సర్వే రిపోర్టును మార్చేశారని విమర్శలొచ్చాయి. టీడీపీ కూటమి విజయం సాధించిన తర్వాత ఆరా మస్తాన్ ఎక్కడ కూడా బయట కనిపించలేదు. అయితే తాజాగా ప్రముఖ న్యూస్ రీడర్ జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఆరా మస్తాన్‌ను ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా జాఫర్ పలు ఆసక్తికర ప్రశ్నలు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించారు. ఖురాన్, భగవద్గీత మీద ప్రమాణం చేసి తాను అంత నిజమే చెబుతానని ఆరా మస్తాన్ తెలిపారు. మిమ్మల్ని జగన్ పిలిచి వైసీపీకి అనుకూలంగా రిపోర్టు ఇవ్వాలని అడిగారా అని ఆరా మస్తాన్‌ను జాఫర్ ప్రశ్నించారు.దీనిపై ఆయన సమాధానం చెబుతూ..నేను జగన్‌ను కలవలేదని, వైసీపీకి అనుకూలంగా రిపోర్టు ఇవ్వాలని జగన్ కోరలేదని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. ఒకర్ని పిలిచి తమకు అనుకూలంగా ఉండాలని కోరే మనస్తత్వం జగన్‌ది కాదని ఆరా మస్తాన్ తెలిపారు. అలా చేయాల్సి వస్తే జగన్ చాలామందిని వదులుకునే వారు కాదని ఆయన పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రఘురామ కృష్ణం రాజు,వంటి నేతలను పిలిచి మాట్లాడి వారితో సయోధ్య చేసుకునే వారని.. కానీ జగన్ వ్యక్తిత్వం అలాంటిది కాదని ఆరా మస్తాన్ చెప్పుకొచ్చారు. బహుశ నా సర్వేనే ఎక్కడో ఫెయిల్ అయి ఉంటుందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు.

# ఉచిత ఇసుక మార్గదర్శకాలు సిద్ధం



అమరావతి: ఉచిత ఇసుక విధానం ఏ విధంగా అమలు చేయాలనే దానిపై గనులశాఖ అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేశారు.ఈ నెల 8 నుంచి ఈ మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి.ఇకపై రూపాయి కూడా ఇసుక నుంచి తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటి వరకు టన్ను రూ.475 చొప్పున విక్రయించారు. ఇందులో గుత్తేదారు తవ్వకాలు, రవాణా ఖర్చు రూ.100 తీసేయగా, మిగిలిన రూ.375 ప్రభుత్వానికి చేరేది.ఇకపై రూ.375 కాకుండా.. కేవలం రూ.88 వసూలు చేస్తారు.ఆ మొత్తమూ స్థానిక సంస్థలకే జమ కానుంది. ఇందులో.. సీనరేజ్ ఛార్జి కింద తీసుకునే రూ.66(టన్నుకు) నేరుగా జిల్లా, మండల పరిషత్తులు, పంచాయతీలకు చేరుతుంది. జిల్లా ఖనిజ నిధి కింద రూ.19.80 చొప్పున వసూలయ్యే మొత్తం రీచ్ ప్రాంత అభివృద్ధికి జిల్లా ఖాతాలోకి వెళ్తుంది. ఖనిజాన్వేషణ నిధి కోసం వసూలు చేసే మిగతా రూ.1.32 గనులశాఖలో ఖనిజాన్వేషణ ట్రస్ట్‌కు చేరుతుంది. మొత్తానికి ఇప్పటి వరకు ఉన్న విధానంతో పోలిస్తే ఇసుక కొనుగోలుదారులకు ఇకపై ప్రతి టన్నుకు రూ.287 భారం తగ్గుతుంది.ఈనెల 8 నుంచి నిల్వ కేంద్రాల్లో ఇసుక విక్రయాలు చేసినప్పుడు టన్నుకు రూ.88తోపాటు, ఆ నిల్వ కేంద్రానికి ఏ రీచ్ నుంచి ఇసుక తవ్వి, తీసుకొచ్చారో ఆ రవాణా వ్యయం, స్టాక్ పాయింట్‌లో లోడింగ్ అయ్యే ఖర్చు తీసుకోనున్నారు.ఈ రేట్‌ను కలెక్టర్లు ఖరారు చేస్తారు.బోట్స్‌మెన్ సొసైటీలు పడవల్లో నదుల్లోకి వెళ్లి తెచ్చే ఇసుకను ఇప్పటి వరకు టన్ను రూ.625కి విక్రయించారు. ఇందులో బోట్స్‌మెన్ సొసైటీకి.. టన్నుకు రూ.200 చొప్పున చెల్లిస్తున్నారు. ఉచిత ఇసుక విధానంలో ఇకపై బోట్స్‌మెన్ సొసైటీలు తెచ్చే టన్ను ఇసుకకు రూ.200, సీనరేజ్ రూ.88 కలిపి రూ.288కే ఇకపై ప్రజలకు విక్రయించనున్నారు.సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ పర్మిట్లు వంటివి లేకుండా ఇసుక విక్రయించనున్నారు.అక్టోబరు నుంచి నదుల్లో తవ్వకాలు ఆరంభించే నాటికి ఆన్‌లైన్ పర్మిట్లు జారీచేసి, ఆన్‌లైన్ చెల్లింపులు తీసుకురానున్నారు.ఇసుక తరలించే ప్రతి లారీ, ట్రాక్టర్ గనులశాఖ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.ఓ రూట్‌కు అనుమతి తీసుకొని, మరో మార్గంలో వెళితే చర్యలు తీసుకుంటారు.

# జిల్లా ఎస్పీగా శోభారాణి



బళ్లారి: మూడేళ్లుగా జిల్లా ఎస్పీగా పని చేస్తున్న రంజిత్ కుమార్ బండారి బదిలీ అయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన స్థానంలో బెంగళూరు పోలీసు విభాగంలో ఉన్నతాధికారిణిగా పని చేస్తున్న శోభారాణిని బళ్లారి ఎస్పీగా బదిలీ చేశారు. ఈమె గతంలో మండ్య, హాసన్ ఏఎస్పీగా, తుమకూరు ఎస్పీగా విధులు నిర్వహించారు. ఏసీబీ, సీఐడీ విభాగంలో కూడా పోలీసు ఉన్నతాధికారిణిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం బెంగళూరు బృహత్ మహానగర పాలికె పరిధిలో జీఎంటీఎఫ్ ఎస్పీగా ఉన్నారు.

**బోనులో చిక్కిన చిరుత**

మైసూరు: హుణసూరు తాలూకా హబ్బనకుప్పేలో ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్న చిరుత ఎట్టకేలకు బోనులో చిక్కింది. కొన్ని రోజులుగా పెంపుడు జంతువులపై ఈ చిరుత దాడి చేసి బలి తీసుకుంటోంది. రైతు లోకేశ్ పొలంలో అటవీ సిబ్బంది బోను ఏర్పాటు చేయగా బుధవారం వేకువజామున ఆహారం కోసం వచ్చిన చిరుత బోనులో చిక్కింది. అటవీశాఖ అధికారులు వచ్చి చిరుతను బంధించి తీసుకెళ్లారు.

# జనంలోకి జగన్.! ఇకపై ‘పరదాలు’ లేకుండా.!



అమరావతి : దేశ రాజకీయ చరిత్రలో ‘పరదా’ రాజకీయ నాయకుడనే దారుణమైన గుర్తింపు ఒక్క వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కింది. అమరావతి రైతుల నిరసన నుంచి తప్పించుకునేందుకు, అసెంబ్లీకి వెళ్ళే క్రమంలో ‘పరదా’ మార్గాన్ని ఎంచుకుంది అప్పట్లో వైఎస్ జగన్ ప్రభుత్వం.ఆ పరదాలే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అధికార పీఠం నుంచి దించేశాయా.? అంటే, అదీ ఓ బలమైన కారణమే అయి వుండొచ్చు. అమరావతిలోనే కాదు, రాష్ట్రంలో వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్ళినా పరదాలు తప్పనిసరి అయిపోయేవి.ఆ పరదాల్ని కూడా వైసీపీ రంగులతో కూడిన జెండాలతో ఏర్పాటు చేసేవారు. అదీ, ప్రజాధనంతో కావడంపై అప్పట్లో చాలా విమర్శలొచ్చాయి. రోజులు మారాయ్. జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. వై నాట్ 175 అని నినదించి, కేవలం 11 అసెంబ్లీ సీట్లకు వైసీపీ పరిమితమైపోయింది.దారుణ ఓటమి చవిచూశాక, ‘మోసం చేసిందెవరో తెలుసుగానీ..’ అంటూ సన్నాయి నొక్కులు నొక్కారు, ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. సొంత నియోజకవర్గం పులివెందులకు వెళ్ళి, అట్నుంచటే బెంగళూరు ప్యాలెస్‌కి వెళ్ళిపోయి, తాజాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తిరిగొచ్చారు జగన్.అమరావతిలోని తాడేపల్లి ప్యాలెస్ నుంచి వైఎస్ జగన్, నెల్లూరు వెళ్లబోతున్నారట. ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టయి, జైల్లో వున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు వైఎస్ జగన్, నెల్లూరు వెళతారట.అన్నట్టు, బెంగళూరు నుంచి నిన్న గన్నవరం విమానాశ్రయం చేరుకున్న జగన్‌ని చూసేందుకు వైసీపీ పెయిడ్ బ్యాచ్ ఒకింత హడావిడి చేసింది.

# సింప్లిసిటీకు నిదర్శనంగా నిలుస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే..?



అమరావతి : ఏపీలో కూటమి అధికారం చేపట్టాక చంద్రబాబు అలాగే మంత్రులు, ఎమ్మెలు అందరూ తమ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుకుంటూ పోతున్నారు. అందరి ఎమ్మెల్యే లలో కొంచం డిఫరెంట్గా కనబడుతున్న ఎమ్మెల్యే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష.దానికి కారణం ఆమె సింప్లిసిటీనే అంటున్నారు అక్కడి ప్రజానీకం.నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు.ఆమె అయిదు నెలల క్రితం ఓ సామాన్య అంగన్వాడీ కార్యకర్త. భర్త టీడీపీలో చురుకుగా ఉంటున్నాడన్న కారణం చేత ఆమెను అన్నివిధాలుగా ఇబ్బందులు పెట్టారు. అనేక ఫిర్యాదులు చేసి ఆమెను ఏదోలా ఉద్యోగం నుంచి తీయించాలని చాలా ప్రయత్నాలు చేశారు. చివరకు విసుగొచ్చి శిరీషాదేవినే రాజీనామా చేశారు. తన ఉద్యోగాన్ని వదులుకుని భర్తతో పాటు ప్రత్యక్ష రాజకీయాల్లో తిరిగిన ఆమె తన వాక్పటిమతో నాయకత్వం వహించి ప్రజలందరిని ఆకర్షించేలా చేశారు. ఈ క్రమంలోనే శిరీషాదేవి టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టిలో పడడంతో ఆమెకు కూటమి నుంచి రంపచోడవరం టీడీపీ అభ్యర్థిగా అదృష్టం వరించింది. అసాధ్యమనుకున్న విజయాన్ని సాధించి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రత్యర్థి , సిట్టింగ్ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మిపై 9,139 ఓట్లు మెజార్టీతో గెలుపొంది 27ఏళ్ల అతిచిన్న వయస్సులో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు శిరీషా దేవి.ప్రస్తుతం ఆమె సింప్లిసిటీ కు మారుపేరుగా నిలిచారు శిరీష. ఐతే మిగితా ఎమ్మెల్యే లుకూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని తెలుస్తుంది.ప్రస్తుతం ఆమె ఎమ్మెల్యే ఐనా పాత వృత్తి అంగన్వాడీను వదలలేదు.ఆమె అప్పుడప్పుడు అంగన్వాడీకి వెళ్లి పిల్లలకు పాఠాలు చెప్పడం మరువలేదు. అలాగే వారు పడే కష్టాలు తనకు తెలుసనీ వాటిని కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఆమె హామీ ఇచ్చారు.ఆమె నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతం కాబట్టి అక్కడ అంగన్వాడీలు పడే కష్టం తనకు బాగా తెలుసనీ వాటి నుండి వారందరిని ఆదుకోవడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.

# POLICE PERSONNEL WERE FELICITATED BY DISTRICT SP

Royal Journalism ( Bapatla ) July 04 : District SP Vakul Jindal advised the promoted police personnel to carry out their duties in such a way as to increase the reputation of the police department with dedication. Who has been promoted as Head Constable while serving as Constable in the district 5 police personnel Srinivasa Rao, B. Sitarami Reddy, D. Chiranjeevi, U. Prasad Rao, M. Ravi Nagendra Babu were felicitated by the SP at the district SP camp



office on Thursday. On this occasion, the District SP said that he wanted to handle the increased responsibility more effectively by getting promoted. They want to perform duties with discipline and act with commitment. It has been pointed out that it is very important to act with restraint in the police department. He hoped to receive forgiveness from the superiors by performing his duties in such a way as to increase the honor and prestige of the police department by working with dedication.

# EVERYONE SHOULD WORK TOGETHER TO DEVELOP DISTRICT



Royal Journalism ( Bapatla ) July 04 : New district collector J Venkata Murali said that he will work hard to ensure that the benefits of development and welfare get to all the people. Mr. Venkata Murali took charge as the District Collector and Magistrate of Bapatla on Thursday. The charge was taken from District Incharge Collector Chamakuri Sridhar. He received a grand invitation in the Collectorate with mela talas. Later he addressed the people and spoke to the media. New Collector Venkata Murali said that public representatives, officials, employees and people should work together to take Bapatla district to further development. He said that everyone should work together as per the direction of the state government. District development and welfare programs were discussed with the ministers. The machinery should work as a team work to overcome the welfare programs and goals undertaken by the government. All government employees should perform their duties with discipline and accountability in accordance with the aspirations of the government and the people. He said that especially in Bapatla district, there are no resources and there should be no compromise in the duties. He suggested to reach the targets set by the government with honesty and responsibility. They want to see that the welfare fruits of the government reach all the people. Later, Additional SP Vithaleswara Rao, District Revenue Officer CH Satthibabu, District Officers, RDOs of Bapatla, Chirala and Repalle respectfully felicitated the new Collector Venkata Murali with flower bouquets and Dushaluva. Collectorate staff and others participated in this program.



# Chilli Farmers in Gadag Struggle with Price Drop and Quality Issues

In Gadag district, north Karnataka, a surplus chilli crop last year caused prices to plummet, prompting farmers to store their produce to avoid losses.However, over the past five to six months, stored red chillies in farmers' homes and air-conditioned warehouses have begun to degrade, turning black due to prolonged storage. This deterioration has compounded the financial woes of farmers already burdened by falling prices and economic stress.The district, traditionally known for green gram cultivation, shifted to red chilli farming due to poor rainfall last year. This shift, combined with expanded chilli cultivation in neighboring regions like Andhra Pradesh and districts



within Karnataka, led to an oversupply and subsequent price decline in local markets, including Hubballi, Byadgi, and Gadag.Initially, farmers received promising prices ranging from ?40,000 to ?45,000 per quintal. However, prices drastically dropped to ?8,000-?10,000 per quintal by February, disappointing farmers who had hoped for a recovery.The situation worsened for farmers who stored their unsold chillies in privately owned cold storage facilities in Gadag-Betageri, where high rental costs of ?30 per bag per month became unsustainable amid the price crash. Many farmers, unable to afford these costs, now face the dilemma of selling their deteriorating chillies at significantly reduced prices.With the onset of the monsoon exacerbating conditions, leaks and humidity in storage have accelerated the degradation of chillies stored at home. This predicament has left farmers grappling with increased financial strain and uncertain market prospects.

# Agniveer's family has been paid Rs 98 lakh: Army after Rahul Gandhi's claim

The Indian Army on Wednesday stated that the family of Agniveer Ajay Kumar, who died in the line of duty, has been paid Rs 98 lakh as compensation.The Army's statement comes after Congress leader Rahul Gandhi claimed in a social media post that Ajay Kumar's family did not receive any compensation from the government."Certain posts on social media have brought out that compensation hasn't been paid to the next of kin of Agniveer Ajay Kumar who lost his life in the line of duty... Of the total amount due, family of Agniveer Ajay has already been paid Rs 98.39 lakhs," the Army statement read."Ex-gratia and other benefits amounting to approximately 67 lakhs, as applicable according to the provisions of the Agniveer Scheme, will be paid on final account settlement shortly post due police verification. The total amount will be Rs 1.65 Cr approximately," it added.The Army emphasised that compensation due to a fallen hero are paid "expeditiously to the next of kin of departed soldiers, including Agniveers".The Army's statement came shortly after Rahul Gandhi posted a video on his X account, claiming that Defence Minister Rajnath Singh lied about the compensation paid to the family of Agniveer Ajay Kumar.The video also purportedly featured the father of Ajay Kumar, who said that he hadn't received any compensation from the central government.Speaking in Lok Sabha on Monday, Leader of Opposition Rahul Gandhi said the government regards the Agniveers as "use-and-throw labourers" and does not even give them the status of a "shaheed" (martyr).In reply,Rajnath Singh said that Rahul Gandhi should not mislead Parliament, adding that an Agniveer who lays down his life



in the line of duty gets a compensation of Rs 1 crore.The Agnipath scheme, announced on June 14, 2022, provides for the recruitment of youths between the age bracket of 17-and-half years and 21 for only four years, with a provision to retain 25 per cent of them for 15 more years. The government extended the upper age limit to 23 years later that year.

# STUDENTSAND YOUTH SHOULD DEVELOP LEADERSHIP QUALITIES



Royal Journalism ( Bapatla ) July 04 : Additional SP T.P.Vithaleshwar said that the students and youth should take the life of Alluri Sitarama Raju as an example and develop leadership qualities. On the orders of District SP Vakul Jindal, police officers and personnel under the direction of Additional SP at Bapatla District Police Headquarters on Thursday morning paid tributes to Alluri Sita Rama Raju%µ%s portrait by placing flowers on his portrait and commemorating their sacrifice. Additional SP said that Alluri Seetharamaraj was born on July 4, 1897 in Pandrangi of Visakhapatnam district and resided in Mogallu of West Godavari district. The titles were given. It is said that he fought against the tyrannical actions of the British authorities and made them wince. As the British government was persecuting the people of Manyam to suppress the revolution, he prepared to sacrifice his life and surrendered near Mampa village of Visakhapatnam district on May 7, 1924. Today, on the occasion of Alluri Sitaramaraj%µ%s birth anniversary, we are very proud to commemorate that great hero. Taking the life of great people as an example, the students and youth should improve their leadership qualities and stand on the good side against the injustices in the society and asked the police to provide assistance to them to control the crimes in the society. Welfare RI D Srinivas Reddy, Admin RI Sheikh Mauluddin, CI Srinivas Reddy, other officers, DPO and police personnel participated in this program.

# Bus catches fire in Cuttack, close shave for passengers



A Bus caught fire in Cuttack on Wednesday, said reliable reports in this regard. The incident has been reported from Khannagar area. It is worth mentioning here that, the bus was completely gutted in the fire.The reason of the fire is yet to be ascertained.Furter it is reported that, the Cuttack fire forces reached the spot and doused the flames. May 20, in a shocking incident, a bus caught fire in Cuttack in Odisha.A bus with Regd. No.OD 05 D 9921 while proceeding from Cuttack to Palalahada caught fire due to short circuit at Khannagar traffic near CNBT. Cuttack and Chauliaganj FS personnel attended the call and extinguished the fire completely. All 22 passengers were safely evacuated.According to reports, a Mo Bus caught fire in Cuttack in the early hours of the Morning on Friday, said reliable reports in this regard. The incident has been reported from Sector 9 of CDA area.It is worth mentioning here that, the bus was completely gutted in the fire. The reason of the fire is yet to be ascertained.Furter it is reported that, the CDA fire forces reached the spot and doused the flames. May 20, in a shocking incident, a Mo bus caught fire in Rourkela city of Sundargarh in Odisha.According to reports, a Mo bus was burnt right in the middle of a busy street. There was a sudden shock in the minds of the people when the Mo Bus went up in flames all of a sudden.

# Bhole Baba breaks silence on Hathras stampede



New Delhi: Regarding the Hathras event, the self-styled saint Saakar Vishwa Hari Bhole Baba has released his first comment. Baba has sent his sympathies to the families of those who passed away at the event.In addition, he has made it clear that he departed the event well in advance of the rush. In a written statement, Baba also declared that senior Supreme Court advocate AP Singh is now formally his attorney.In the village of Sikandrarao in Hathras, there was a stampede during the Manav Mangal Milan Sadbhavana Sammelan. This stampede claimed the lives of 121 persons. Numerous individuals suffered injuries. Since the accident, Surajpal Singh has been evading capture. His initial response has now been made public in this regard.

**What did Baba say?**

According to a written statement released by Surajpal Singh, also known as Bhole Baba, we offer our sincere sympathies to the relatives of the departed and ask God to grant the injured person a quick recovery. It further states that he was absent when the rush within the assembly happened. He was already on his way out.Baba is rumored to reside in an ashram in Mainpuri. A day after a stampede occurred at his Satsang in the Hathras district, a huge contingent of police officers was stationed outside the ashram. 31 people were hurt and 121 people perished in the rush. Nevertheless, the administrators remained silent when asked if Baba was present in the ashram.

# 10 Year Hyderabad Girl Pregnant after Raped by 10 Men



According to authorities, a 10-year-old girl was abducted by a group of guys in Hyderabad and made to take drugs before being sexually assaulted by them.She became pregnant as a result of the event, and 10 persons were taken into custody in relation to the offence.The accused were identified as Chakkolu naresh (26), a car driver, Siripanga Vijay Kumar (23), an ACPC worker, Vagmare balaji (23), a labourer, Guddanti Krishna (22), a municipal worker, Thonte kiran kumar (26), a tiffin centre worker, Bollepogu Ajay (23), a delivery boy, james Xavier (24), a water can supplier, Vagmare Deepak (25), a labourer, Sabavath Hathya Naik (25), a house cleaner and Injamuri Madhu (30), a tea master.On june 25, the victim was abducted from the kachiguda neighbourhood of the city by naresh and Vijay Kumar, who had become friends with her through a mutual acquaintance. They made other people part of the crime, repeatedly raped the youngster, and made her drink beverages that were high in drugs.According to the authorities, the males then performed the crime, which caused her to get pregnant. police confiscated SIM cards, smartphone s, and automobiles, including motorbikes and scooters. Every accused person who was detained on june 29th had a criminal record and a history of drug usage. The next day, the accused were brought before the court and taken into jail.

# Rs 9000 Crore! BIG announcement on LPG subsidy - Details

The government is likely to continue with the size of the financial support announced in the interim Budget budget earlier this year for the oil marketing companies (OMCs), sources has informed ET NOW.They said that the government may allocate around Rs 9,000 crore LPG subsidy in the forthcoming union budget. The financial support would be given to the oil marketing companies. The amount will be transferred to the oil marketing companies with regard to the Ujjwala scheme.Under the Pradhan Mantri Ujjwala Yojana, the government provides Rs 300 per cylinder subsidy to the beneficiaries. The scheme has already been extended by the government till March 2025. More than 10 crore of Ujjwala customers are likely to benefit from the fund allocation.The Union Cabinet chaired by Prime Minister Narendra Modi had in March this year approved the continuation of targeted subsidy of Rs 300 per 14.2-kg cylinder (and proportionately pro-rated for 5 kg cylinder) for up to 12 refills per year to be provided to the beneficiaries of Pradhan Mantri Ujjwala Yojana (PMUY) during FY 2024-25. As on 1st March, 2024 there are more than 10.27 crore PMUY beneficiaries.Notably, Rs 2,000 crore has already been transferred to the OMCs by the government in the current financial year (2024-25).Sources sad that the financial support would likely continue till FY2026 for free LPG connection. The government has already announced more than 70,000 new connection under the scheme. Therefore, the overall LPG subsidy will the two important aspects.The Union Budget for the remainder of financial year 2024-25 will be presented in the Lok Sabha by Union Finance Minister Nirmala Sitharaman later this month. The upcoming Budget could include components of the 100-day plan that Prime Minister Narendra Modi had instructed his team to develop before the Lok Sabha Elections were held. Also, the Modi government could announce to extend the production-linked incentive (PLI) schemes to include more sectors that generate significant employment opportunities.

# As end of his tenure nears, BJP Tamil Nadu chief Annamalai to take a sabbatical from politics citing a fellowship



Even as K Annamalai's tenure as BJP's Tamil Nadu state president will be ending on 17 July, he is set to take a three-month break from his political career since he has been selected for the Chevening Gurukul Fellowship for Leadership and Excellence programme offered by the University of Oxford in the United Kingdom. This comes in the backdrop of the party failing to secure even a single seat in Tamil Nadu in the recently concluded Lok Sabha elections while DMK and its allies won all of the state's 39 seats and the lone Puducherry seat.According to reports, the three-month fellowship was already in the cards even before the election results were announced and Annamalai was waiting for permission from the party's high command to accept the fellowship.The fellowship is three months long, beginning in September and concluding in December.Questions being raisedThe BJP state chief's decision has raised several questions, particularly because the former IPS officer's tenure as the BJP's state chief for Tamil Nadu is coming to an end in a couple of weeks.Will he be replaced as the president due to the recent poll debacle? Or will a temporary president be appointed until he is back? A decision in this regard from the party high command is expected anytime. Exit polls had predicted that BJP might win two to three seats in Tamil Nadu. Even though the party did not win any seats, its vote share increased from 3.66 percent in 2019, when it contested five seats, to 10.72 percent in 2024 when it contested 24.This is the highest for the party since it start ed contesting elections in Tamil Na du. Additionally, the saffron party als o pushed AIADMK to third place in nine seats.BJP had contested in 24 seats while its allies - PMK, Tamil Ma anila Congress (Moopanar), and AM MK contested in the remaining seats. The alliance's overall vote share for this election stands at 18.2 percent.

# Suicide of Japan Ai Robot Shocks Netizens

In a startling turn of events, a civil servant robot in South Korea has reportedly "committed suicide" by deliberately throwing itself down a flight of stairs.This incident, which is being described as the first case of robot suicide, has sent shockwaves through the tech community and the general public alike.The robot, which was employed by the Gumi City Council, had been diligently performing administrative tasks such as document delivery, city promotion, and providing information to local residents since August 2023. Witnesses reported that the robot was seen spinning around in one spot, seemingly confused, before it took the fatal plunge.Authorities are now investigat-



ing the exact circumstances surrounding the robot's demise. Officials from the Gumi City Council have expressed their grief, describing the robot as an integral part of the municipal team who worked tirelessly to serve the community. The robot's manufacturer, Bear Robotics, has also pledged to cooperate fully with the investigation to uncover the reasons behind this tragic incident.This case has raised profound questions about the mental well-being of advanced AI systems and the potential for them to develop human-like emotional distress. While experts have been quick to dismiss the notion of robots experiencing true emotions, the apparent "suicide" of this civil servant robot has left many netizens and tech enthusiasts deeply unsettled. As the investigation continues, the world watches with bated breath, hoping to understand the factors that may have led to this unprecedented and disturbing event.

# CISF Constable Kulwinder Kaur, Who Slapped Actor-Turned-Politician and BJP MP, Transferred to Bengaluru, but 'Remains Under Suspension'

Chandigarh, July 3: Amid speculation about the reinstatement of Central Industrial Security Force (CISF) constable Kulwinder Kaur, who allegedly slapped actor-turned-politician and BJP MP Kangana Ranaut at the Chandigarh Airport last month, media reports quoting the CISF said on Wednesday that she has been transferred to Bengaluru but "remains under suspension"."Constable Kulwinder Kaur is still suspended and a department inquiry is underway," the reports quoting a CISF statement said.Kulwinder Kaur's brother, Sher Singh Mahiwal, also told the media that his sister and brother-in-law have been transferred to Bangalore and the inquiry "is still underway". Kulwinder Kaur's husband, also a CISF jawan posted at Chandigarh Airport, has also been transferred to Bengaluru, sources said. After the incident at the Shaheed Bhagat Singh International Airport near Chandigarh on June 6, Kulwinder Kaur was suspended and booked under Sections 323 (voluntarily causing hurt), and 341 (wrongful restraint) of the Indian Penal Code (IPC). Kangana Ranaut Slap Incident: Karan Johar Backs Mandi MP, Says 'Do Not Support or Condone Any Form of Violence' (Watch Video).The CISF constable was initially detained and later suspended after Kangana told CISF officials on her arrival at the Indira Gandhi International Airport in Delhi that she was slapped and abused by a woman constable at the



Chandigarh Airport before she boarded the flight to Delhi.The constable, who was on duty at the Chandigarh airport for the past two-and-a-half years, was caught on camera saying she was upset because of the kind of statements made by Ranaut during the farmers' agitation.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

రాయల్ స్పోర్ట్స్

# సూపర్ స్టార్ చివరిది.. సమంతకు రీ ఎంట్రీ!



తమిళ సూపర్ స్టార్ విజయ్ ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో గోట్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల రాజకీయ అరంగేట్రం గురించి అధికారికంగా ప్రకటన చేసిన విజయ్ ఇక మీదట సినిమాలు చేయక పోవచ్చు అని ప్రచారం జరుగుతోంది. గోట్ సినిమా తర్వాత సినిమాను ఇప్పటికే కమిట్ అయ్యాడు. హెచ్ వినోద్ దర్శకత్వంలో విజయ్ హీరోగా సినిమా ప్రకటన ఇప్పటికే వచ్చింది కనుక ఆ సినిమాను పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి. హెచ్ వినోద్ దర్శకత్వంలో విజయ్ చేయబోతున్న సినిమా చివరిది అయ్యి ఉ ఒటుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల టాక్ వినిపిస్తోంది. విజయ్ కి చివరి సినిమా అంటే కచ్చితంగా చాలా స్పెషల్ గా ఉంటుంది అనడంలో సందేహం లేదు. అందుకే ఆ స్పెషల్ మూవీలో స్పెషల్ హీరోయిన్ ఉండాలనే ఉద్దేశ్యంతో ఏడాది కాలంగా కెమెరా కు దూరంగా ఉంటున్న సమంతను ఏరి కోరి మరీ సంప్రదించారు అనే టాక్ తమిళ ఇండస్ట్రీ వర్గాల్లో నడుస్తోంది. సమంత రీ ఎంట్రీ విజయ్ చివరి సినిమాతో అయితే కచ్చితంగా కోలీవుడ్ చరిత్రలో నిలిచి పోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగు లో మరియు హిందీలో ఇప్పటికే సమంత రీ ఎంట్రీ సినిమాలు కన్ఫర్మ్ చేసింది. విజయ్ తో చేయబోతున్న సినిమా కోలీవుడ్ లో రీ ఎంట్రీ మూవీ అవ్వబోతుంది. విజయ్ మరియు సమంత కాంబో లో గతంలోనే సినిమాలు వచ్చాయి. కనుక ఇప్పుడు వీరి కాంబో కచ్చితంగా మరో విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వినోద్ దర్శకత్వంలో రూపొందబోతున్న ఈ సినిమా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందే పూర్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు.

# రకుల్ గాలి మళ్లీ ఇటువైపు వీస్తుందేమి?



ఢిల్లీ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ కెరీర్ కాస్త స్లో అయిన సందర్భంలో ఒక్కసారిగా బాలీవుడ్ కి షిఫ్ట్ అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అక్కడి సినిమాలే చేస్తోంది. దాదాపు నాలుగేళ్లగా హిందీ పరిశ్రమని అంటిపెట్టుకునే పనిచేస్తుంది. ఈ క్రమంలో సౌత్ సినిమాలపై తనదైన శైలిలో విమర్శలు సైతం చేసింది. తన లాంటి ప్రతిభావంతులకు పాన్ఇండియా సినిమాల్లో అవకాశాలు ఇవ్వడం లేదనే అంశాన్ని లేవనెత్తింది. అయితే అప్పటికే శంకర్ దర్శకత్వంలో ఇండియన్ -2 చిత్రంలో నటిస్తోంది. కానీ ఆ సినిమా షూట్ లో భాగంగా తన పార్టు షూటింగ్ డిలే అవుతుంది. దీంతో ఇది పాన్ ఇండియా సినిమా కాదా? సౌత్ సినిమా కాదా? అంటూ రకుల్ పై నిప్పులు చెరిగిన తమిళ తంబీల వర్గం ఉంది. ఇదంతా పక్కనబెడితే నాలుగేళ్లగా హిందీ సినిమాలే చేస్తోంది. మధ్యలో కొన్ని తమిళ సినిమాలు చేసింది. ప్రస్తుతం ఇంకా లైనప్ లో కొన్ని హిందీ సినిమాలున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడి మనసు తెలుగు సినిమాల వైపు మళ్లీనట్లు కనిపిస్తుంది. తాజాగా తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఆస్క్ మి ఎనీథింగ్ సెషన్‌ను హోస్ట్ చేసింది. అభిమానుల నుంచి మళ్లీ తెలుగు సినిమాలు చేయరా? అన్న ప్రశ్న వ్యక్తమైంది. నా తెలుగు అభిమానులందరినీ నిజంగా మిస్ అవుతున్నాను. త్వరలో తెలుగు సినిమా చేయాలనుకుంటున్నాను. సరైన స్క్రిప్ట్ కోసం ఎదురు చూస్తున్నాను. తెలుగు అభిమానులు నన్నోంతో ఆదరించారు. తెలుగు మాట్లాడగలను. కానీ హిందీ కొచ్చిన తర్వాత ఆ భాష మిస్ అవుతున్నాననే బాధ నాలో ఉంది. త్వరలోనే తెలుగు సినిమా అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను అంది. దీంతో ఛాన్స్ ఉ ఒడాలేగానీ రకుల్ కంబ్యాక్ అవ్వడానికి రెడీగా ఉందని అర్ధమవుతుంది. రకుల్ ప్రీత్ సింగ్ చివరిగా వైష్ణవ్ తేజ్ సరసన కొండ పొలం సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించలేదు.

# హిట్ మూవీకి 100 డేస్... ఇంకా రావట్లేదేం?



మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కి ఉన్న పాన్ ఇండియా ఇమేజ్ వల్ల ఆయన గత చిత్రం 'ఆడుజీవితం'(ది గోట్ లైఫ్) భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కేవలం కేరళలో ఈ సినిమా వంద కోట్ల వసూళ్లు సాధించడం సంచలనంగా నిలిచిన విషయం తెల్సిందే. కేవలం మలయాళంలోనే కాకుండా ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలోని అన్ని భాషల్లో డబ్ చేసి విడుదల చేయడం, అన్ని వర్షన్ లకు మంచి స్పందన రావడం జరిగింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ది గోట్ లైఫ్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం అన్ని భాషల ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ సమయంలో వచ్చిన రెస్పాన్స్ కారణంగా ఓటీటీ లో ఎప్పుడు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సినిమా విడుదల అయ్యి దాదాపు వంద రోజులు అవుతుంది. అయినా ఇప్పటి వరకు కూడా ది గోట్ లైఫ్ ఓటీటీ స్ట్రీమింగ్ అవ్వక పోవడం ఆశ్చర్యంగా ఉంది. సాధారణంగా సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే మరీ ఎక్కువ సమయం తీసుకోకుండా స్ట్రీమింగ్ చేస్తే ఓటీటీ లో కూడా మంచి ఫలితం లభిస్తుంది. వంద రోజులు ది గోట్ లైఫ్ సినిమా పూర్తి చేసుకుంది. జనాలు ఓటీటీ లో చూడాలని కోరుకున్న వారు కూడా మెల్ల మెల్లగా మరిచి పోయే అవకాశం ఉంది. ఇంతకు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ ఎందుకు అవ్వలేదు అనే విషయమై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మలయాళ మీడియా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ప్రముఖ ఓటీటీ సంస్థ ఈ సినిమాను కొనుగోలు చేసేందుకు ముందు నుంచి సిద్ధంగా ఉన్నా కూడా నిర్మాతలు రేటు విషయంలో రాజీ పడటం లేదట. సినిమా ఎలాగూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది, వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది.. కనుక ప్రేక్షకులు భారీగా చూస్తారు, కనుక భారీగా ఓటీటీ రైట్స్ ద్వారా సంపాదించాలని నిర్మాతలు భావిస్తున్నారట. ఆ కారణంగానే ది గోట్ లైఫ్ ఇప్పటి వరకు ఓటీటీ స్ట్రీమింగ్ అవ్వలేదు అనేది టాక్.

# జీవితంలో ఏం సాధించావ్ అంటే ఇకపై అదే చెబుతా?



ఇటీవల రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం కల్కి 2898 భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. సినిమాలో టెక్నికల్ అంశాల్ని పక్కనబెడితే నాగ్ అశ్విన్ తీసుకున్న పాత్రలు, భగవద్గీతకు ముడిపెట్టి తీసిన విధానం విమర్శకుల ప్రశంసలు కురిపించింది. సృష్టిలో ఏదో జరుగుతోంది? దానికి కారణం ఏంటి? సైన్స్ తో సృష్టి ధర్మం ఎంతవరకూ ముడిపడి ఉ ఒదన్న విషయంలో ఎలాంటి కన్ ఫ్యూజన్ లేకుండా చూపించాడు. ఇక సినిమాలో నటుడు అర్జున్ దాస్ శ్రీకృష్ణుడి పాత్రకి వాయిస్ ఓవర్ ఇవ్వడం అన్నది హైలైట్ గా నిలిచింది. బేసిక్ గానే అర్జున్ దాస్ వాయిస్ కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. ఆ వాయిస్ ని లైక్ చేసే వారెంతో మంది. విక్రమ్ సినిమాతో అతడికి మంచి గుర్తింపు దక్కిన సంగతి తెలిసిందే. తాజాగా కృష్ణ పాత్రకు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై అర్జున్ దాస్ స్పందించాడు. అమితాబ్ బచ్చన్ ఎదురుగా ఉన్నా? శ్రీకృష్ణుడికి డబ్బింగ్ చెప్పాలని స్వప్న దత్ ఫోన్ చేసినప్పుడు టెన్షన్ పడ్డాను. హైదరాబాద్ వచ్చాక నాగ్ అశ్విన్ దగ్గరుండి నాలో భయాన్ని పోగొట్టి చెప్పించిన తీరు జీవితంలో మర్చిపోను. చిన్నప్పటి నుంచి అమితాబచ్చన్ అభిమానిని. ఆయన చూస్తూ పెరిగాను. ఆయన్ని ఉద్దేశించి డైలాగులు చెప్పడం జీవితంలో మర్చిపోలేను. ఇకపై ఎవరైనా జీవితంలో నువ్వేం సాధించావ్? అంటే బిగ్ తో కలిసి కల్కిలో మాట్లాడాను అని గర్వంగా చెబుతాను. సమయం తక్కువగా ఉండటం వల్ల తెలుగు, హిందీ వెర్షన్లకు మాత్రమే డబ్బింగ్ చెప్పాను అని అన్నాడు. పవన్ కళ్యాణ్ నటిస్తోన్న ఓజీ టీజర్ కి కూడా అర్జున్ దాస్ వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అతడి వాయిస్ ఓవర్ టీజర్ చాలా ప్లస్ అయింది. అతడికి అవకాశాలు రావడం వెనుక అతడి గొంతు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన అర్జున్ దాస్ తెలుగులో హీరోగా సినిమాలు కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే.

# అకిరా నందన్.. ఆ లక్కీ ఛాన్స్ ఎవరికో..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్ టీనేజ్ ను దాటేశాడు. ఇప్పుడు 20లోనే అతను హీరో మెటీరియల్ గా కనిపిస్తున్నాడు. లుక్ పరంగా ఇప్పటికే ఆకట్టుకుంటున్నాడు. పవర్ స్టార్ అభిమానులు సైతంగా అకిరా నందన్ ని హీరోగా చూడాలని భావిస్తున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి నెక్స్ట్ రాబోయే హీరో అకిరా నందన్ అంటూ చెబుతున్నారు. తాజాగా ఏపీ ఎన్నికలలో విజయం తర్వాత అకిరా నందన్ పవన్ కళ్యాణ్ తో ఎక్కువగా కనిపించాడు. పవన్ కళ్యాణ్ తో కలిసి రెండు సార్లు ఢిల్లీ వెళ్ళాడు. మొదటిసారి వెళ్ళినపుడు ప్రధాని నరేంద్ర మోడీని కలిసాడు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబుని కూడా అకిరా నందన్ కలిసి బ్లెస్సింగ్స్ తీసుకున్నాడు. దీంతో అకిరా నందన్ సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచాడు. పవర్ స్టార్, మెగా అభిమానులు అకిరా నందన్ ఫోటోలని సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు. అకిరా నందన్ ని ఫ్యాన్స్ హీరోగా చూడాలని కలలు కంటున్న అతని ఇష్టాలు మాత్రం వేరుగా ఉన్నాయని గతంలో రేణు దేశాయ్ తెలిపారు. అకిరాకి యాక్టర్ కావాలనే ఇంటరెస్ట్ లేదని, అతని మ్యూజిక్ అంటే ఇష్టమని తెలిపారు. అలాగే అకిరా తన మ్యూజిక్ టాలెంట్ ని ఎప్పటికప్పుడు చూపిస్తున్నాడు. ఆ మధ్య మెగా ఫ్యామిలీ ఫంక్షన్ లో అకిరా కీబోర్డుపై యానిమల్ మూవీలో నాన్న సాంగ్ ప్లే చేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. అలాగే ఓ షార్ట్ ఫిల్మ్ కి కూడా అకిరా నందన్ మ్యూజిక్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. ఇప్పటికే ఫిల్మ్ ట్రైనింగ్ కూడా అకిరా నందన్ తీసుకున్నాడంట. ఇదిలా ఉంటే అకిరా నందన్ ని హీరోగా లాంచ్ చేయడానికి ఇప్పటికే ఇద్దరు బడా నిర్మాతలు సిద్ధం అయ్యారని తెలుస్తోంది. డివివి దానయ్య, ఏఎం రత్నం అకిరాని లాంచ్ చేయడానికి రెడీ అయ్యారంట. అతని కోసం కథలు కూడా సిద్ధం చేయిస్తున్నారంట. మరోవైపు మైత్రి మూవీ మేకర్స్ లాంటి బడా నిర్మాతలు కూడా అతనిపై ఫోకస్ చేస్తున్నారు. అకిరా ఒకే అంటే నేరేషన్ ఇప్పించాలని అనుకుంటున్నారంట. పవన్ కళ్యాణ్ కూడా రాజకీయాలతో సినిమాలు తగ్గించేశారు. అతని స్థానంలో జూనియర్ పవర్ స్టార్ గా అకిరా నందన్ ని చూసుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. పవర్ స్టార్ అయితే హీరో కావడం అనేది అకిరా నిర్ణయానికి వదిలేశారంట. తండ్రి లెగసీని కంటిన్యూ చేయాలన్న, మెగా ఇమేజ్ ముందుకి తీసుకెళ్లే సత్తా అకిరాకి ఉందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందనేది వేచి చూడాలి.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025.. మార్చి 1న భారత్-పాక్ మ్యాచ్!



వచ్చే ఏడాది (2025)లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు మొత్తం 15 మ్యాచ్‌లు నిర్వహించాలను కుంటోంది. ఈ మేరకు డ్రాఫ్ట్ షెడ్యూల్‌ని పీసీబీ.. ఐసీసీకి అందజేసింది. దీని ప్రకారం చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాక్ మ్యాచ్ మార్చి 1న లాహోర్‌లో జరగనుంది. అయితే, ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌కు బీసీసీఐ ఇంకా సమ్మతి తెలపలేదని ఐసీసీ సీనియర్ సభ్యుడు ఒకరు తెలిపారు. ఏడు మ్యాచ్‌లు లాహోర్‌లో, మూడు మ్యాచ్‌లు కరాచీలో, ఐదు మ్యాచ్‌లను రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. కరాచీ, రావల్పిండి రెండు సెమీ ఫైనల్స్, లాహోర్ ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. భద్రతాపరమైన, రవాణా కారణాల దృష్ట్యా భారత్ మ్యాచ్‌లన్నింటినీ లాహోర్‌లోని గడాఫీ స్టేడియంకు పరిమితం చేశారు. భారత్ సెమీ ఫైనల్‌కు క్వాలిఫై అయితే ఆ మ్యాచ్ కూడా అక్కడే నిర్వహిస్తారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, అఫ్గానిస్థాన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల భద్రత, ఇతర కారణాల వల్ల టీమ్‌ఇండియా చాలాకాలంగా పాక్ పర్యటనకు వెళ్లడం లేదు. భారత జట్టు చివరిసారిగా 2008 ఆసియా కప్ కోసం అక్కడికి వెళ్లింది. గతేడాది ఆసియా కప్ మ్యాచ్‌లను కూడా హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు. పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు, మిగతా 9 మ్యాచ్‌లు శ్రీలంకలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌లో టీమ్‌ఇండియా పర్యటిస్తుందా లేదా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్తుంది.

# సగర్వంగా స్వదేశానికి.. భారత్ చేరుకున్న రోహిత్ సేన



దిల్లీ: టీ20 ప్రపంచకప్ సాధించి విశ్వవేదికపై భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసిన రోహిత్ సేన సగర్వంగా భారత్‌కు చేరుకుంది. గురువారం ఉదయం జట్టు సభ్యుల ప్రత్యేక విమానం దిల్లీలో దిగింది. 13 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఐసీసీ ట్రోఫీ సాధించిన టీమ్‌ఇండియాకు స్వదేశంలో అభిమానులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు రోహిత్ సేన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానుంది. అది ముగిశాక ప్రత్యేక విమానంలోనే ముంబయికి బయల్దేరుతుంది. అక్కడ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో రోడ్ షో మొదలవుతుంది. రెండు గంటల పాటు సాగే ఊరేగింపులో రోహిత్ బృందం ఓపెన్ టాప్ బస్సులో కప్పుతో అభిమానులకు అభివాదం చేస్తూ సాగుతుంది. రాత్రి వాంఖడె స్టేడియంలో బీసీసీఐ ఆధ్వర్యంలో భారత జట్టుకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. టీమ్‌ఇండియాకు స్వాగతం పలికేందుకు అభిమానులు గురువారం వేకువజామునే పెద్ద ఎత్తున విమానాశ్రయ పరిసరాలకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేయటంతో ఆటగాళ్లను దూరం నుంచే చూడాల్సి వచ్చింది. దిల్లీలో వర్షం కురుస్తున్నప్పటికీ.. టీమ్‌ఇండియాకు శుభాకాంక్షలు తెలుపుతూ వందలాది మంది ప్లకార్డులను ప్రదర్శించారు. జాతీయ జెండాలతో వారికి స్వాగతం పలికారు. "ఈ క్షణాల కోసం 13 ఏళ్లుగా వేచిచూశాం. టీమ్‌ఇండియా కప్పు గెలిచి మమ్మల్ని గర్వపడేలా చేసింది" అని ఓ అభిమాని ఆనందం వ్యక్తం చేశారు. తెల్లవారుజామున 4:30 గంటలకే ఎయిర్‌పోర్టుకు చేరుకున్నట్లు తెలిపారు. కొంతమందైతే బుధవారం రాత్రి నుంచే వేచి చూస్తున్నట్లు వెల్లడించారు. ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించి కప్పు గెలిచిన టీమ్‌ఇండియా భీకర హరికేన్ కారణంగా బార్బడోస్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. బీసీసీఐ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయడంతో బుధవారం ఉదయం వారు అక్కడి నుంచి బయల్దేరారు. ఇండియన్ టీమ్, సహాయక సిబ్బంది, ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, బీసీసీఐ అధికారులంతా కలిసి గురువారం ఉదయం దిల్లీలో దిగారు. ముందస్తుగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. టెర్మినల్-3లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో వారు హోటళ్లకు వెళ్లిపోయారు. అక్కడి నుంచి ప్రధాని మోదీ నివాసానికి వెళ్లనున్నారు. అభిమానుల కేరింతల మధ్య ఆటగాళ్లు ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వస్తూ చిరునవ్వులు చిందించారు. ఫైనల్‌లో డేవిడ్ మిల్లర్ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన సూర్యకుమార్ యాదవ్ అభిమానుల కేరింతలకు ఉత్సాహంగా స్పందించాడు. వికెట్‌కీపర్ రిషభ్ పంత్ జన సమూహానికి సెల్యూట్ చేయగా.. పేసర్ సిరాజ్ ఫ్లయింగ్ కిస్సెస్ ఇచ్చాడు. చివరగా వచ్చిన రోహిత్ తన చేతిలో ఉన్న కప్పు అభిమానులకు చూపుతూ బస్సు ఎక్కాడు. విరాట్ అభివాదం చేస్తూ ముందుకు కదిలాడు. ముంబయిలో జరిగే రోడ్‌షోకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీసీఐ సెక్రటరీ జైషా అభిమానులను ఎక్స్ వేదికగా కోరారు. 2007లో తొలి టీ20 కప్ సాధించిన సమయంలోనూ అప్పటి ధోనీ బృందానికి ముంబయిలో ఘన స్వాగతం లభించింది. టీ20 ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మకు ఇది ప్రత్యేక సందర్భం కావడం విశేషం. స్వయంగా ముంబయికి చెందిన ఆయనకు సొంతగడ్డపై పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com